# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం - 1 - ఆగస్టు - 2025 : పేజీలు 12


## నందమూరి బాలకృష్ణను సత్కరించిన అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం జులై 31 మనం న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్ర మంత్రుల సాయం కోరడానికి, ప్రజా సమస్యలను వారితో చర్చించడం కోసం గురువారం హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ నందమూరి బాలకృష్ణను కలసి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. తనకు అత్యంత ఆప్తులైన పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ ను కలసి సత్కరించడం తనకు సంతోషంగా ఉందన్నారు. బాలకృష్ణ ను టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

## వయోవృద్ధుల పోషణ చట్టం 2007పై అవగాహన కల్పించాలి



- వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు
- జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**పుట్టపర్తి జులై,31 మనంన్యూస్ :** వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ,సహాయ సంచాలకులు ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధ్యక్షతన తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం, 2007, తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ నియమావళి 2011 పై జిల్లా స్థాయి సీనియర్ సిటిజెన్ కమిటీ సమావేశం జిల్లా అధికారులకు ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తప్పవు అన్నారు, ఈ చట్టం ద్వారా ప్రజల్లో అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని జిల్లా అధికారులకు సూచించారు. చాలా కుటుంబాల్లో వృద్ధులు నిర్లక్ష్యానికి, అగౌరవానికి గురవుతున్నారని, ఇలాంటి దుస్థితిని నివారించడానికే ఈ చట్టం రూపొందించబడిందని తెలియచేసారు. అలాగే ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెంబెర్లు తమ సందేహాలను , వృద్ధులకు కావాల్సిన కనీస అవసరాల గురించి సంబంధిత శాఖ లకు ప్రతిపాదనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లప్ప సీనియర్ అడ్వొకేట్, జిల్లా న్యాయ సేవధికార సంస్థ, అనంతపురము వారు "తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం, 2007" పై అవగాహన కల్పిస్తూ సెక్షన్ 23 ప్రకారం తల్లిదండ్రులు ఇచ్చినటువంటి ఆస్తిని తిరిగి తీసుకోనవచ్చు సెక్షన్ 24 ప్రకారం తల్లిదండ్రులను సంరక్షణ నిర్లక్ష్యం

మిగతా 2లో





## పురం అభివృద్ధి పనుల మంజూరు కోసం కేంద్ర మంత్రులతో భేటీ అయిన ఎమ్మెల్యే బాలకృష్ణ



**హిందూపురం జులై 31 (మనంన్యూస్):** ఢిల్లీలోని పార్లమెంట్‌లో లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాని మరియు కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరిని మరియు కేంద్ర గృహ నిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రి, మనోహర్ లాల్ ఖట్టర్‌లను కలిసి బసవతారకం ఇండో అమెరికన్‌క్యాన్సర్‌హాస్పిటల్‌కు సహాయం కోరడం కోసం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ డిల్లీలో గురువారం కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. హిందూ పురం నియోజక వర్గంలోని హిందూపురం పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నందున రింగ్ రోడ్డు నిర్మాణానికి మరియు హిందూపురం పార్లమెంట్ పరిధిలో ని పలు అభివృద్ధి కార్యక్రమా లకు. సిఎస్ ఆర్ నిధులను విడుదల చేయాలని హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ. హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారధి కేంద్ర మంత్రులు మరియు సహచర పార్లమెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## పీ4 మార్గదర్శుల గుర్తింపులో పురోగతి తీసుకువస్తాం



**అనంతపురం, కలెక్టరేట్ జులై 31 మనంన్యూస్ :** ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారంసాయంత్రంఅన్నదాతసుఖీభవ కార్యక్రమంపైసూచనలు,స్వర్ణఆంధ్రపీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా అవగాహన, గంజాయి, డ్రగ్స్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం

మిగతా 2లో



- ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

## అధిక వడ్డీల పేరిట దంపతులపై దాడి చేసిన కేసులో ఐదుగురు అరెస్ట్

○ అధిక వడ్డీలతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు ○ జిల్లా ఎస్పీ వి.రత్న




అధిక వడ్డీల పేరిట ధర్మవరం పట్టణంలోని శాంతినగర్ కు చెందిన కార్మికుడు రమణ ,భారతి దంపతులపై దాడి చేసిన కేసులో 5,గురు వడ్డీ వ్యాపారస్తులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ వి రత్న వెల్లడించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ ఇన్చార్జ్ డిఎస్పి నర్సింగప్ప ధర్మవరం టూ టౌన్ సిఐ రెడ్డప్పతో కలిసి ఈ కేసు వివరాలను విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

**పుట్టపర్తి జూలై 31 మనం న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా, ధర్మవరం టౌన్‌లో సామాన్య ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని అప్పుల పేరిట హింసాత్మకంగా దాడి చేసి, కుటుంబ సభ్యులను బెదిరించి డబ్బు వసూలు చేశారని ఈ కేసులో మొత్తం ఐదుమంది నిందితులను ధర్మవరం ఇంచార్జి డిఎస్పీ నర్సింగప్ప పర్యవేక్షణలో పోలీసులు అరెస్టు చేయడం జరిగిందన్నారు.

**అరెస్టు చేసిన నిందితుల వివరాలు...** ఏ టూ ముద్దాయిగా ధర్మవరం పార్థసారథి నగర్ కు చెందిన చంద్రాయుడు కుమారుడు మహేష్ (28 ), ఏ త్రి గా తాడిమర్రి మండలం మరవ పల్లి గ్రామం... ప్రస్తుత నివాసం ధర్మవరం ఎంజి కాలనీ వెంకటస్వామి కుమారుడు వినోద్ కుమార్(25 )ఏ ఫోర్ ముద్దాయిగా రౌలచేరువు మండలంకృష్ణాపురం గ్రామం, ప్రస్తుత నివాసం ధర్మవరం ఎం జి కాలనీ జి శ్రీనివాసులు కుమారుడు గుజ్జల హేమంత్ కుమార్ (24) ఏ ఫైవ్ ముద్దాయిగా ధర్మవరం శాంతినగర్ కు చెందిన మాధవయ్య కుమారుడు గుంజల గోవర్ధన్ (22) ఏ సిక్స్ ముద్దాయిగా కూడేరు మండలం వారాయన పురం గ్రామం ప్రస్తుత నివాసం ధర్మవరం వైయస్సార్ కాలనీ కి చెందిన జై మురళి కుమారుడు జర్రిపోతుల మనోహర్ (25 ) కేసు వివరాలు:...గత 23వ తేదీ సాయంత్రం 7:00 గంటల సమయంలో ధర్మవరంపట్టణం,శాంతి నగర్ లోని దేవరశెట్టి భారతి ఇంటిలోకి నిందితులు రాత్రివేళ అక్రమంగా ప్రవేశించి, ఆమె భర్త రమణ వారి కుమారుడిపై దాడి చేసి, రూ.7,000/- బలవంతంగా వసూలు చేశారు. స్థానికుల జోక్యం వల్ల నిందితులు పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు ధర్మవరం పట్టణ పోలీస్ స్టేషన్లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి చేసి దర్యాప్తు ప్రారంభించబడింది

**.కేసుచేదింపు,అరెస్టు వివరాలు :** దాడి చేసిన అనంతరం నిందితులు పరారీ కావడంతో

మిగతా 2లో

## అధిక వడ్డీల పేరిట దంపతులపై దాడి చేసిన కేసులో ఐదుగురు అరెస్ట్

ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ సీరియస్‌గా తీసుకొని ధర్మవరం ఇంచార్జ్ డిఎస్పి నర్సింగప్ప పర్యవేక్షణలో ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. టెక్నికల్ సాయంతో వారి మొబైల్ నంబర్లు సేకరించి, సీడీఆర్ విశ్లేషణ, ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టి , 30వ తేదీ బుధవారం ఆరుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పలు కేసుల్లో..ఏ -1 యెర్రగుంట్ల రాజా అలియాస్ ఎరుకుల రాజా, మరియు ఏ,7 గుజ్జల విజయ్ పరారీలో ఉన్నారు వారి కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.అతనిపై పోలీస్ స్టేషన్లో పలు కేసులు నమోదు కాగా, రౌడీ షీట్ నం. 731-ఏ అతనిపై కొనసాగుతోంది. అక్రమంగా డబ్బులు వసూలు చేయడంతో పాటు అధిక వడ్డీ వ్యాపారం, హింస, బెదిరింపులకు పాల్పడుతూ, గతంలోనూ పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు.తదుపరి చర్యలు:నిందితులపై పిడి యాక్ట్ అమలు చేర్చే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. రౌడీ షీటును యాక్టివ్‌గా కొనసాగించి, అనుసంధానిత ఆర్థిక లావాదేవీలు, వారి కదలికలపై నిరంతరం నిఘా కొనసాగించబడుతుంది. దాడులకు బెదిరింపులకు పాల్పడినట్లయితే మరింత కఠిన చర్యలు తప్పవు.జిల్లాలో అధిక వడ్డీల పేరుతో నిరుపేద ప్రజలను అవసరాలను ఆసరాగా చేసుకొని దోచుకుంటున్న వడ్డీ వ్యాపారస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టామని , వాటిని రూపుమాపేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా బాధితులు ఉంటే ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేస్తే తక్షణమే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.ఇలాంటి సంఘటనలకు పాల్పడే వ్యక్తులపై సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ధర్మవరం టూ టౌన్ సిఐ రెడ్డప్ప, ఆర్ఐలు వలి, మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వయోవృద్ధుల పోషణ చట్టం 2007పై అవగాహన కల్పించాలి

చేస్తే 3 నెలల జైలు శిక్ష 5 వేలు జరిమానా కూడా విధించబడుతుందని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమములో పుట్టపర్తి, ధర్మవరం రెవెన్యూ డివిజనల్ అధికారులు సువర్ణ, మహేష్, సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, అనంతపురము మరియు శ్రీ సత్యసాయి జిల్లా వారు జి. అర్చన, జిల్లా ఆరోగ్య మరియు వైద్య అధికారి, జిల్లా కొ- ఆర్డినటర్ హాస్పిటల్ సర్వీసెస్, ప్రాజెక్టు డైరెక్టర్, డి.ఆర్.డి.ఎ, , పోలీసు శాఖ వారు, సీనియర్ సిటిజెన్ కమిటీ సభ్యులు మరియు విభిన్న ప్రతిభావంతులు సిబ్బంది పాల్గొన్నారు.



## పీ4 మార్గదర్శుల గుర్తింపులో పురోగతి తీసుకువస్తాం

కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్ కార్యక్రమం కింద మార్గదర్శుల గుర్తింపులో పురోగతి తీసుకువస్తామన్నారు. జిల్లాలో మార్గదర్శుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. సానుకూల ప్రజా అవగాహన కింద నగరంలో శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి చెత్త సేకరణ, వాహనాల తరలింపు, ఇతర అంశాలపై శ్రద్ధ పెట్టడం జరిగిందని తెలిపారు. ఇంతకు ముందుకంటే శానిటేషన్ కార్యక్రమంలో మరింత పురోగతి తీసుకు వచ్చేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిపిఓ ఆశోక్ కుమార్, డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, హెచ్.ఎన్.ఎస్.ఎస్ ఎస్ఈ రాజాస్వరూప్ కుమార్, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పసుపుమయంగా మారిన ఆమడగూరు

- ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు
- ఇంటింటి కార్యక్రమంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే పల్లె సింధూర
- అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేది ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే
- ఎన్టీఆర్ కృషితోనే బీసీలకు రాజకీయ చైతన్యం
- పార్టీకి కష్టపడిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవులు
- సింగల్ విండో ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి



**ఆమడగూరు జులై 31 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ప్రాంతంలో నెలకొల్పనఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఎంతో అట్టహాసంగా సాగింది.మండల కేంద్రంలో విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గ్రామాల నుంచి భారీ సంఖ్యలో తెలుగుదేశం కార్యకర్తలు విచ్చేయడంతో అమడగూరు మండల కేంద్రం జనసంద్రంగా మారి పసుపుమయమైంది . ఆ మడగూరు మండలం కేంద్రంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించిన ఇంటింటి కార్యక్రమానికి, మండల ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికైన టిడిపి కన్వీనర్ గోపాల్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి మండల టిడిపి కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కరపత్రాలు ద్వారా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలియజేశారు. గ్రామస్థులతో ఎమ్మెల్యే స్థానికంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు . అక్కడి నుంచి టీడీపీ చైతన్య రథంపై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజనప్ప ,టీడీపీ మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ యువ నాయకుడు శ్యామ్ బాబు ,మండల టీడీపీ కుటుంబ సభ్యులు తో కలసి అమడగూరు సబ్ స్టేషన్ వద్ద నుంచి పోలీస్ స్టేషన్,ఆమడ గురు బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వరకు ఊరేగింపుగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజనప్ప ,సర్పంచ్ షబ్బీర్ చేతుల మీదుగా అత్యంత ఘనంగా చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనేనని పేర్కొన్నారు. టిడిపిది బడుగు బలహీన వర్గాల పార్టీ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అని ఆయన విగ్రహాన్ని నార్మల్ మండల కేంద్రమైన ఆమడగూరు ప్రాంతంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో రూ.3వేలు పెన్షన్ల 4వేలకు పెంపు , డీఎస్సీ ద్వారా 16,347 మందికి టీచర్ పోస్టులు భర్తీ, రాష్ట్రంలో తల్లికి వందనం పథకం ద్వారా ప్రభుత్వం రూ.8700 కోట్లు తల్లి ఖాతాలో జమ చేసిందని పేర్కొన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందించినట్లు తెలిపారు . రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20000 పెట్టుబడి సాయం కింద తొలి విడతగా రూ 7000 రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు వెల్లడించారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో రూ. 24 కోట్లతో 610 సిసి రోడ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో గోకులం షెడ్లు ,నీటి తొట్టెలు, బడుగు బలహీన వర్గాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేసి ఆపుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో 193 చెరువులను నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మారుస్తామని వెల్లడించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటు చేయడం అభినందినీయమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలుగు తమ్ముళ్లను ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏపీలో సుపరిపాలన సాగుతోందని తెలిపారు . అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రజలు ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. పుట్టపర్తి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ఒకవైపు ప్రజలకు సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ పార్టీ గెలుపు కోసం పనిచేసిన సుమారు 5000 మంది కార్యకర్తలకు పదవులు ,అభివృద్ధి పనులు కల్పించి తగిన న్యాయం చేశామని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి మాజీ మంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తుంటే డోర్ టు డోర్ కార్యక్రమంలో నిర్లక్ష్యంగా వ్యవధించిన బూత్ కన్వీనర్లు టిడిపి నాయకుల పైన తీవ్ర సహనాన్ని వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం సూచన మేరకు అప్పగించిన కార్యక్రమాల్లో పుట్టపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో టాప్ టెన్ లో ఒకటిగా నిలవాలని మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి కార్యకర్తలకు సూచించారు. పార్టీకి కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అందుకు ఉదాహరణగా పార్టీ మండల కన్వీనర్ గోపాల్ రెడ్డికి మండల సింగిల్ విండో ప్రెసిడెంట్ గా ఆదినారాయణ, హైదరవలికి డైరెక్టర్లుగా గుర్తించి పదవులు అప్పగించామని గుర్తు చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేపట్టిన తెలుగు తమ్ముళ్లను ఆమడ గూరు సర్పంచ్ షబ్బీర్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా మండల కేంద్రంలో వడ్డెర్ల ఆరాధ్య దైవమైన వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేశారు. సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు అంజినప్ప,





రాష్ట్ర పట్టణ ఉపాధి ఆర్థిక కల్పన కార్పొరేషన్ డైరెక్టర్ కాలే నాయక్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, సర్పంచ్ షబ్బీర్ , తెలుగు యువత నాయకులు శ్యాంబాబు , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణమూర్తి లు మాట్లాడారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగు తమ్ముళ్లు..ఆగస్టు 2న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జన్మదినం సందర్భంగా అమడ గురు మండల తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన జన్మదిన సందర్భంగా కేక్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు టీడీపీ నాయకులు వెంకటరెడ్డి ,రాజారెడ్డి,నంజప్ప,గోవిందు,వల్లెపు సోమశేఖర్ ,కృష్ణారెడ్డి , రమణారెడ్డి ,రామచంద్ర ,రమణ ,రామకృష్ణ , డేగ కృష్ణారెడ్డిటైలర్ రామంజి భజంత్రీ మూర్తి అంజి డైమండ. జనసేన అంజి కత్తి మురళి అధికారి జనార్ధన బోనాల బాబు వెంకటేశు పెద్దక ప్రభాకర్ రెడ్డి పెద్దకబాబు భాస్కర్ రెడ్డి మొలక రాజారెడ్డి మాక రాజారెడ్డి నాగరాజు ఎం రమణ క్రిష్టప్ప దొడ్డం మూర్తి నాగరాజు జై రాము అమరనాథ రెడ్డప్ప రామానుజులు నాయుడు పి వెంకట్ రెడ్డి పి రవీంద్ర పి చంద్రశేఖర్ నంజిరెడ్డి నారాయణ నర్సింమూర్తి రమణ నాగరాజు నారాయణస్వామి రామకృష్ణ టైలర్ రమణ.టీ నాగేంద్ర. ఆంజనేయులుకూటమి పార్టీల నాయకులు నియోజవర్గ మండల కన్వీనర్లు జయ చంద్ర, మైల్ శంకర్ , మల్లిరెడ్డి, విజయకుమార్ , రామకృష్ణ , ఒలిపి శ్రీనివాసులు ,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కార్యకర్తల క్రమశిక్షణ, ఐక్యతకు నిదర్శనం శోభయాత్ర

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



**ధర్మవరం జులై 31 మనంన్యూస్ :** బీజేపీ కార్యకర్తల క్రమశిక్షణ, ఐక్యతకు నిదర్శనం పుట్టపర్తిలో జరిగిన శోభాయాత్రయని బీజేపీ నేత రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో గురువారం జరిగిన బీజేపీ శోభాయాత్ర,విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో బీజేపీ నేత, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, ఆదోని శాసన సభ్యులు పార్థసారథి, జిల్లా బీజేపీ అధ్యక్షులు జీఎం శేఖర్‌లతో పాటు వేలాదిగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, మహిళా బృందాల వారు పాల్గొన్నారు.దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం ఈ శోభా యాత్రయని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. పుట్టపర్తిలోని సైమా హోటల్ నుండి ఆర్.వి.జె. ఫంక్షన్ హాల్ వరకు జరిగిన ఈ శోభాయాత్ర బీజేపీ ఆధ్యాత్మిక భావజాలానికి, సామూహిక క్రమ శిక్షణకు ప్రతీకగా నిలిచింది. ఈ ఊరేగింపును బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్‌లు ఉత్సాహభరితంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ యాత్ర ద్వారా పార్టీ కార్యకర్తల అంకితభావం, పార్టీ పట్ల విశ్వాసం స్పష్టంగా ప్రత్యక్షమైంది. శోభాయాత్ర అనంతరం జరిగిన జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశంలో సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ పి.వంశీ నందెగ్ర మాధవ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నారంటే అది ఆయనకున్న నిబద్ధత, అహంభావం లేని ఆచరణ, కార్యకర్త స్థాయిలో మొదలైన విశ్వాస ప్రయాణ ఫలితమేనన్నారు. ఆయన ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా తన రాజకీయ జీవితం ప్రారంభించారని,. అనంతరం యువమోర్చా అధ్యక్షుడిగా పార్టీని ఉత్సాహంగా ముందుకు నడిపారన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మాధవ్‌నిజమైనక్షేత్రస్థాయినేతకు నిదర్శనమన్నారు. పార్టీలో శ్రమించి ఎదగాలనే ఆశయాన్ని కలిగిన ప్రతి కార్యకర్తకు ఆయన ప్రస్థానం ఒక ఉత్తమ ఉదాహరణయని మంత్రి సత్యకుమార్ అన్నారు. పార్టీలో పదవులు వారసత్వంగా రాకపోయినా, నిబద్ధతతో పనిచేస్తే ఎక్కడి నుంచైనా నాయకత్వం వరుసలోకి రావచ్చని మాధవ్ నిరూపించారన్నారు. ఇలాంటినాయకుడిపట్ల కార్యకర్తల ప్రేమ, గౌరవం ఈ సభలో స్పష్టంగా కనిపించిందని మంత్రి పేర్కొన్నారు.ధర్మవరం కార్యక్రమానికి తరలివచ్చిన మహిళా కార్యకర్తల క్రమశిక్షణను మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేకంగా అభినందించారు.. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రధానమంత్రి మోదీ నాయకత్వం పట్ల గర్వాభిప్రాయం వ్యక్తం చేస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



పై ప్రశంసల వర్షం కురిపించారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ పటముపై తన గుర్తింపును మరింత బలంగా చాటిందన్నారు. త్వరలో ఆయన జవహర్‌లాల్ నెహ్రూ ను అధిగమించి, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన నేతగా భారతదేశ చరిత్రలో నిలవనున్నారన్నారు.. ఇది ప్రతి దేశ భక్తుడు గర్వించదగ్గ విషయమని సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి, బిజెపి జిల్లా ఇన్చార్జ్ బాలకృష్ణ యాదవ్, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసే దేవానంద్, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశి, పార్లమెంట్ సంయోజక్ హిందూపురం రమణమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేశ్ రెడ్డి ,తలుపులగంగాధర్, అంజినేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు అమర దేవేంద్ర, హరికృష్ణ గౌడ్, సాకే ఓబులేసు, బిజెపి సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికీ పోలీసుల విన్నపం

– ఓవర్ ట్రాక్ చేస్తే ప్రాణాలు పోతాయి – ఓవర్ ట్రాక్ చేసే ముందు కుటుంబ సభ్యులను గుర్తించుకోండి – ఎస్సై శివ



**బెలుగుప్ప జులై 31 మనం న్యూస్ :** డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికి పోలీసులు విన్నపం , ఓవర్ ట్రాక్ చేస్తే ప్రాణాలు హరించుకుని పోతాయని కావున వాహనదారులు దీన్ని గుర్తుంచుకోవాలని బెలుగుప్ప ఎస్సై శివ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భూమిపై మరో జన్మ పొందటానికి తల్లి గర్భంలో 9 నెలలు వేచి చూడాలి నడవడానికి 2 సంవత్సరాలు సమయం పడుతుంది.స్కూల్ కి వెళ్ళడానికి 3 సంవత్సరాలు సమయం పడుతుంది. ఓటు హక్కు కై 18 సంవత్సరాలు సమయం పడుతుంది. ఉద్యోగం కోసం 25 సంవత్సరాలు సమయం పడుతుంది. పెళ్ళికోసం 25నుండి 30 సంవత్సరాలు వేచి ఉండాలి.కానీ ఓవర్ టేక చేసే సమయంలో వాహనాలు నడుపుతున్నపుడు, 30 సెకన్లు కూడా ఆగలేక పోతున్నాము.మీ భార్య పిల్లల్ని గుర్తుంచుకోండి.తర్వాత తప్పిపోయి ఏమన్నా యాక్సిడెంట్ అయితే హాస్పిటల్ లో గంటలు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకోలేని పరిస్థితి..కొన్ని సెకన్ల గడబిడ ఎంత భయంకరమైన పరిణామాలు ఎదుర్కొంటున్నారో ఆలోచించండి.ముందు వెళ్ళేవారు వెళ్ళనీ, వెనకాల హాయిగా వెళ్ళిపోనీ దయచేసి సరైన వేగం, సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ,హెల్మెట్ వాడుతూ,వాహనాలు నియంత్రణలోఉంచుకొనినడపండి. మరియు సురక్షితంగా మీ గమ్యాన్ని చేరుకోండి.మీ కోసం, మీ యొక్క కుటుంబ సభ్యులు, పిల్లలు మీ ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని మరవకండి.జాగ్రత్తగా, నిదానంగా వెళ్లాలంటూ బెలుగుప్ప ఎస్ఐ శివ పేర్కొన్నారు

# అంకంపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

– ఎస్సీ, ఎస్టీ హక్కులను కాపాడానికే ఈ కార్యక్రమం – తహశీల్దార్ అనిల్ కుమార్ ఎస్సై శివ

**బెలుగుప్ప జులై 31 మనం న్యూస్ :** అంకంపల్లి గ్రామం లో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అనిల్ కుమార్ మరియు శివ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వ్యక్తుల హక్కులను కాపాడటానికి, వివక్షను నిరోధించడానికి ఉద్దేశించినప్పటికీ, దీనిని దుర్వినియోగం చేయకుండా నిరోధించడం కూడా ముఖ్యమని గుర్తుంచుకోవాలని వారు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీల అట్రాసిటీల నిరోధక చట్టం, 1989, షెడ్యూల్డ్ కులాలు మరియు తెగలపై జరిగే దారుణాలను నిరోధించడానికి మరియు వారి హక్కులను రక్షించడానికి రూపొందించబడిన ఒక చట్టం. ఈ చట్టం, కులం ఆధారంగా వివక్షను మరియు దాడులను నేరంగా పరిగణిస్తుంది. వారు తెలిపారు. ఎస్సీ ,ఎస్టీలు అన్యాయానికి గురైతే పోలీసులను ఆశ్రయించాలని అనవసరంగా ఎస్సీ, ఎస్టీ చట్టాలను దుర్వినియోగం చేయవద్దని బెలుగుప్ప తహసిల్దార్ బి . అనిల్ కుమార్ సూచించారు. గురువారం బె లుగుప్ప మండలంలోని అంకంపల్లి గ్రామంలో ప్రజల ప్రాథమిక హక్కుల పై అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా తాసిల్దార్ అనిల్ కుమార్. మండల ఎంపిడిఓ లక్ష్మీనారాయణ. ఎస్సైశివ, ట్రైనీ ఎస్సై మహేష్, యు ఓ ఆర్ డి శివరంజని, హాస్టల్ వార్డన్, అశ్వత ,నాగరాజు ఏఎన్ఎం ఈశ్వరమ్, అంకంపల్లి సెక్రెటరీ రాము రతి, వీఆర్వో ఎర్రి స్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . గ్రామాలలో ఎస్సీ ఎస్టీ అన్యాయానికి గురైతే పోలీసులను ఆశ్రయిస్తే న్యాయం చేస్తామన్నారు. ఇప్పటికీ గ్రామాలలో పెత్తందారులు వెట్టి చాకిరి చేయించడం దౌర్జన్యాలు చేస్తుంటే బాల కార్మికులను వేధిస్తుంటే తమ దృష్టికి తీసుకురావాలని అటువంటి వ్యక్తులపై




తీసుకుంటామన్నారు.కొందరు వ్యక్తులు ఎస్సీ ఎస్టీలను అడ్డం పెట్టుకొని ఎస్సీ ఎస్టీ యాక్టును దుర్వినియోగం చేస్తుంటారని అలాంటి వారి మోసాలకు గురవ వద్దంటూ సూచించారు. గ్రామాలలోని ప్రజలందరూ ఒకటేనని సామరస్యంగా జీవించాలని ఘర్షణలకు కక్షలకు తానివ్వ వద్దన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు అంబేద్కర్ ఆశయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది గ్రామ ప్రజలు టీడీపీ నాయకులు నరేంద్ర చౌదరి, తలారి ఈశ్వర్,శ్రీనివాసులు క్రిస్ట పాల్గొన్నారు

# ఢిల్లీ సీఎం ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య యువజన సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు దూపగుంట్ల శభరి




**ధర్మవరం జులై 31 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం సాయంకాలం న్యూ ఢిల్లీ సెక్రటేరియట్ లో ఢిల్లీసీఎం రేఖ గుప్తాను ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు దూపకుంట్ల శబరి, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా రాష్ట్ర నాయకులు మిట్టా వంశీలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఢిల్లీ సీఎం రేఖా గుప్తాను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ధర్మవరం పట్టణానికి చెందిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు కలవల నాగ తేజ, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు అంబటి అవినాష్, కలవల రఘు, బండ్లపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# నేడు రక్తదాన శిబిరం : కరపత్రాలు విడుదల



**ధర్మవరం జులై 31 మనంన్యూస్ :** చౌడేశ్వరి సేవా ట్రస్ట్, యువర్ ఫౌండేషన్ సంస్థలు సంయుక్తంగా శుక్రవారం పట్టణంలోని సాయి కృప కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. క్యాంపు కన్వీనర్‌గా బీరే శ్రీరాములు వ్యవహరించనున్నారు. రక్తదాన సామాజిక కార్యకర్త సత్య నిర్ధారణ ముఖ్య అతిథిగా పాల్గొంటారు.ఈ రక్తదాన శిభిరానికి సంబంధించిన కరపత్రాలను గురువారం సాయికృప కళాశాలలో రక్తదాన సామాజిక కార్యకర్త డాక్టర్. సత్యనిర్ధారణ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో మహిళలు కూడా పాల్గొనాలని కోరారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలు కాపాడాలన్నారు. రక్తదాన ఆవశ్యకతను వివరించారు. బత్తలపల్లిలోని వృద్ధుల వైద్య ఆశ్రమంలో అవసరమైనప్పుడు రక్తదాతలకు సంబంధించిన వృద్ధులకు వసతికల్పనలోప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు.కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల పట్ల కళ్యాణదుర్గం డిఎస్పి రవి బాబు తీరు మారాలి

**కళ్యాణదుర్గం జులై 31 మనం న్యూస్ :** ఎస్సీ ఎస్టీ కేసులు నీరుగార్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న డిఎస్పి రవిబాబు గిరిజనుల పట్ల అవళం బిస్తున్న నిర్లక్ష్య వైఖరి వీడాలని ప్రజాస్వామ్యంలో తను చేస్తున్న వృత్తిని గౌరవించి గిరిజనులు ఇచ్చిన ఫిర్యాదులను తప్పుదోవ పట్టించకుండ తక్షణం నిందితుల అరెస్ట్ జైలుకు తరలించాలని ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదును నమోదు చేయకుండా డీఎస్పీ ఫిర్యాదుదారుల చేత తనకు నచ్చిన విధంగా ఫిర్యాదులు తీసుకుంటూ నాన్ బెయిలబుల్ సెక్షన్లను బేలబుల్ సెక్షన్లుగా మారుస్తున్నారని అనంతపురంలో ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివశంకర్ నాయక్ జీవి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం మాట్లాడుతూ కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో దాదాపు నాలుగు ఎస్సీ ఎస్టీ కేసులను నమోదు అయిన ఏ ఒక్కరి పైన చర్యలు తీసుకున్న పాపాన పోలేదని ముఖ్యంగా గిరిజన మహిళలు మానసికంగా శారీరకంగా ఏడు సంవత్సరాలు వాడుకుంటే ఫిర్యాదు చేయడానికి వెళ్లిన మహిళను నువ్వు చేసింది సహజీవనమని కళ్యాణదుర్గం డిఎస్పి వ్యంగ్యంగా మాట్లాడడం చాలా బాధాకరమని వీటిని అన్నిటి పైన త్వరలో రాష్ట్రపతికి ప్రధానమంత్రికి ముఖ్యమంత్రికి ఉన్నతాధికారులకు, మహిళా కమిషన్, రాష్ట్ర, జాతీయ ఎస్టీ కమిషన్‌కి కూడా ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు



# సంక్షేమం ద్వారానే పేదరిక నిర్మూలన



**రాయదుర్గం జూలై 31 మనంన్యూస్ :** ఆగస్టు 15 నుంచి మహిళలకు, అక్క, చెల్లెలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. రాయదుర్గం పట్టణంలోనీ 25వ వార్డులో గురువారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల్లో తామిచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో పెన్షన్ రూ. 4వేలుఅందిస్తున్నామన్నారు. కూటమి పాలనలో తమ బిడ్డలకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని ప్రజలుహర్షిస్తున్నారన్నారు. ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామ న్నారు. అన్నదాత సుఖీభవ పేరుతో త్వరలోనే రైతులకు డబ్బులు అందుతాయన్నాయి. ఆర్థిక సంక్షోభంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలి ఏడాదిలో ఇన్ని హామీలు అమలుచేయడం ఒక చంద్రబాబుకు తప్ప మరో నాయకుడికి వీలుకాదన్నారు. ముఖ్య మంత్రి చల్లని పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారన్నారు. వార్డు, గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా కూటమిపాలనపైసంతృప్తి వ్యక్తపరు స్తున్నారన్నారు. ఇదేవిధమైనసహకారం ప్రభుత్వానికి అందించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, వార్డు ఇంఛార్జీ ఆటో వెంకటేశులు, వై.వెంకటేశులు, పూజారి శివ,ప్రశాంతి, పద్మజ, బండి భారతి, తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్‌తో కార్యదర్శుల భేటీ



**అనంతపురం జూలై 31 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు, మాజీ ఎం.ఎల్.సి రాజేంద్ర ప్రసాద్ తో గురువారం అనంతపురంలో పంచాయతీ కార్యదర్శులు భేటీ అయ్యారు. పంచాయతీ కార్యదర్శులు ఎదురకొంటున్న సమస్యలు పైన, ఈవో గా పేరు మార్పు, గ్రేట్ సిస్టమ్ తగ్గింపు, జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ సర్వే ల ఒత్తిడి, ఐవిఆర్ఎస్ మరియు ఇతరసమస్యలపైనఆయనకువివరించారు. వీటిపై రాజేంద్రప్రసాద్ సానుకూలంగా స్పందించారు. త్వరలో డిప్యూటీ సీఎంని కలిసి సమస్యల పైన వివరించనున్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శులు సమాఖ్య రాష్ట్రఅధ్యక్షులువర్లశంకర్,పంచాయతీకార్యదర్శులు కమల కరుణ, రాఘవేంద్ర, రఘు, బెన్నీ బాబు, హరినాథ్, నవీన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# లండన్‌లో ప్రతిభ చాటిన ఎమ్మెల్యే పరిటాల సునీత మేనకోడలు మేఘన

- క్వీన్ మేరీ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ సైన్స్‌లో టాపర్‌గా నిలిచిన మేఘన
- ధర్మవరపు మేఘనకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సునీత, కుటుంబ సభ్యులు



**అనంతపురం జూలై 31 మనంన్యూస్‌ప్రతినిధి :** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మేనకోడలు ధర్మవరపు మేఘన లండన్ యూనివర్సిటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఎమ్మెల్యే సునీత పెద్ద తమ్ముడు ధర్మవరపు బాలాజీ ప్రియసుధ దంపతుల కుమార్తె ధర్మవరపు మేఘన క్వీన్ మేరీ యూనివర్సిటీ ఆఫ్ లండన్‌లో మార్కెటింగ్ బిజినెస్ మేనేజ్మెంట్‌లో మాస్టర్ ఆఫ్ సైన్స్ చేశారు. లండన్ లో అతిపెద్ద యూనివర్సిటీల్లో నాలుగో స్థానంలో ఉన్న క్వీన్ మేరీ యూనివర్సిటీలో మేఘన అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ నేపథ్యం లో ఎమ్మెల్యే పరిటాల సునీత, కుటుంబ సభ్యులు మేఘనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. తల్లిదండ్రులతోపాటు జిల్లాకు మంచి పేరు తెచ్చే విధంగా లండన్‌లో ప్రతిభ కనబరిచారని సునీత అన్నారు. భవి ష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. మనం చదివే చదువు మన ప్రాంతంతో పాటు మన ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని ఆమె సూచించారు. మేఘనతోపాటు ఆమె తల్లిదండ్రులు బాలాజీ, ప్రియ సుధకు కూడా ఎమ్మెల్యే సునీతమ్మ శుభాకాంక్షలు తెలిపారు



# కుందుర్పి మండల విద్యాశాధికారిగా భాధ్యతలు స్వీకరించిన కె.శంకరన్న



**కుందుర్పి, జూలై 31,మనంన్యూస్:** మండల విద్యాశాఖ అధికారిగా కె. శంకరన్న,రాయదుర్గం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ మండల విద్యా శాఖధికారిగా పూర్తి అదనపు భాధ్యతలు భాధ్యతలు చేపట్టడం జరిగింది. వారిని స్థానిక మండల కేంద్రం నందు ఎపిటిఎఫ్ మండల శాఖ తరుపున పూలహారం,దుస్సశాలవాతో అభినదించడం జరిగింది. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ నాయకులు బి. సి తిమ్మప్ప బొమ్మయ్య ఈరప్ప రామప్ప మంజునాథ్ మైలారప్ప రాజా ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేశారు..మీ సేవలు చిరస్మరణీయం



- జిల్లా ఎస్పీ వి.రత్న

**పుట్టపర్తి జూలై 31 మనం న్యూస్ :** అంకితభావం నిబద్ధతతో జిల్లా పోలీస్ కార్యాలయంలో,డిపిఓలో , పోలీస్ శాఖకు విశేష సేవలు అందించారని, జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని డిపిఓలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేసి పదవి విరమణ పొందిన నాగరాజుని జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికలు అందచేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు సిబ్బందికి బాగా సహకరించి తన విధులు చక్కగా నిర్వహించారని , మీరు అందించిన సేవలను ఎప్పటికీ మరువలేమన్నారు. విధి నిర్వహణలో అందించిన సేవలే ఉద్యోగానంతరం కూడా గుర్తుండిపోయేలా మంచి పేరు తెస్తాయన్నారు. విధి నిర్వహణలో మీరు అందించిన సేవలు ఉద్యోగులందరూ పెట్టుకోవాలన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.సహచర ఉద్యోగులందరూ ఆయన సేవలనుఈసందర్భంగాకొనియాడారు. కార్యక్రమంలో, ఏవోసుజాత, సూపర్డెంట్ లు మల్లికార్జున సరస్వతి,ఏఆర్‌డిఎస్‌పిశ్రీనివాసులు, సీసీ చిరంజీవి ,డిసిఆర్‌బి సిఐ శ్రీనివాసులు ,ఆర్.ఐలు వలి ,మహేష్ ఉమ్మడి జిల్లాల డిపిఓ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన ఎస్.ఐ.అల్లాభకాష్‌ను సత్కరించిన జిల్లా ఎస్. పి. జగదీష్

**అనంతపురం జూలై 31 మనం న్యూస్ ప్రతినిధి:** నగరంలోని నాల్గవ పట్టణ ఎస్సై అల్లాభకాష్ గురువారం పదవీ విరమణ చేయడంతో జిల్లా ఎస్పీ జగదీష్ ఘనంగా సత్కరించారు. అనంతపురం నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్లో ఎస్.ఐ.గా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన అల్లాబకాష్‌ను జిల్లా ఎస్పీ పి.జగదీష్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పూలమాల వేసి శాలువాతో సత్కరించారు.అల్లా భకాష్ పోలీసుశాఖలో 1984లో అడుగుపెట్టి కానిస్టేబుల్ నుండీ ఎస్సై వరకు పనిచేశారన్నారు. ఆయన పోలీస్ శాఖకు, ప్రజలకు అందించిన సేవలనుఈసందర్భంగాజిల్లాఎస్.పి.కొనియాడారు. నాలుగు దశాబ్దాలకుపైగా పోలీసుశాఖకు సేవలు అందించిన అల్లా బకాష్ శేషజీవితం సుఖమయంగా, సంతోషంగాఉండాలని జిల్లా ఎస్పీ అకాంక్షించారు. కార్యక్ర మంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్.ఐ లు మధు, పవన్ కుమార్, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్, విశ్రాంత ఎస్సై అల్లాబకాష్‌తో పాటు అతడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# అహుడా పరిధిలో ల్యాండ్ బ్యాంకుని గుర్తించాలి

ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ

**అనంతపురం, కలెక్టరేట్ జూలై 31 మనంన్యూస్ :** అహుడా పరిధిలో ల్యాండ్ బ్యాంక్ ని గుర్తించాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత శాధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో అహుడా విభాగం లోని ప్రణాళిక మరియు ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గురువారం నిర్వహించే ఈ సమావేశంలో ఇప్పటివరకు అహుడ అభివృద్ధి పనులపై జరిగిన పురోగతిపై ఇన్చార్జి జిల్లా కలెక్టర్ సమీక్షించారు.అనంతరం మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలను మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో అహుడా పరిధిలో అవసరమైన ల్యాండ్ బ్యాంక్ ని ఎక్కువగా గుర్తించాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఎంఐజి లేఔట్‌లలో జరిగిన అభివృద్ధి పనుల గురించి ఆరా తీశారు. అనంతపురం, మడకశిర, కళ్యాణ్ దుర్గం, గుత్తి, పుట్టపర్తి హిందూపురం, పెనుగొండ తదితర ప్రాంతాలలో అ హు డా కు సంబంధించి చేపట్టిన చర్యలు మరియు ప్రస్తుత స్థితిగతులను అధికారుల ద్వారాఅడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అనుమతులు లేని, క్రమ బద్ధీకరణ కానీ ప్లాట్ల రిజిస్ట్రేషన్ లకు కచ్చితంగా అనుమతి పొందాల్సి ఉంటుందని ఇంచార్జ్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లు నిర్మాణాలకు ఏవైనా అడ్డంకులు ఉంటే తన దృష్టికి తెచ్చిన యెడల వాటి పరిష్కారానికికృషి చేస్తామన్నారు. అనుమతులేని క్రమబద్ధీకరణ చేసుకొని వారిపై జిల్లా పంచాయతీ అధికారి సమన్వయం చేసుకొని ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకునే విధంగా నోటీసులనుజారీచేయాలన్నారు.నగర ,పట్టణ కేంద్రాలలో ప్రజలకు నివాస యోగ్యమైన ప్రాంతాలకు దగ్గరగా భూములను ఎంపిక చేయాలన్నారు. అహుడా భూ సేకరణలో పెండింగ్‌లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఆయా లేఔట్స్ లలో డ్రైనేజీ , రోడ్లు, వాటర్ ట్యాంకు తదితర మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అహుడా మరియు రెవెన్యూ శాఖ సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అహుడా కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ అధికారి ఇషాక్, ఈ ఈ దుష్యంత్, జెపిఓ హరీష్, సర్వేయర్ శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు మోసాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరిద్దాం

– హనుమంతనపల్లి శివరం గ్రామాల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీకి అనూహ్య స్పందన – వైఎస్ఆర్సీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హాలుకురు కాంతరాజు



**అమరాపురం,జులై 31,మనంన్యూస్:** సిఎం చంద్రబాబు చేస్తున్న మోసాలను జగనన్న సైనికులు గడపగడపకు వెళ్లి ప్రజలకు స్పష్టంగా వివరిద్దామని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హాలుకురు కాంతరాజు తెలిపారు.రాష్ట్ర మాజీ సిఎం,వైఎస్ ఆర్సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు ఎంతో ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాల్లో భాగంగా అమరాపురం మండలం బసవన పల్లి,శివరం పంచాయతీ గ్రామాల్లో గురువారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ రాష్ట్ర మహిళా వింగ్ ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హాలుకురు కాంతరాజు,వైసీపీ రాష్ట్ర కుంచిటి వక్కలిగ అనుబంధ విభాగం అధ్యక్షుడు జి.రంగే గౌడ్, ఇంచార్జి ఈరలక్కప్ప,అమరాపురం సర్పంచ్ ఎం.వాగేష్,తదితరులు హాజరయ్యారు.ఈ సందర్బంగా కాంత రాజు మాట్లాడుతూ ఎన్నికల్లో అధికార దాహంతో కూటమి పార్టీలు ఆధ్వర్యంలో చంద్రబాబు ఎన్నో సాధ్యం కాని హామీలు కురిపించడంతో పాటు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ,సూపర్ సిక్స్ పథకాలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం సంవత్సరం గడచినప్పటికి కూడా ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయక పోవడమే కాకుండా,రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలుచేస్తూవైసీపీప్రజాప్రతి నిధులు,ముఖ్య నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ జైల్లో పెట్టిస్తు,ప్రభుత్వ పాలన



గాలికివదిలేసారని అయన తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు. ఇదే విషయాన్ని ప్రజలకు వివరిం చేందుకు జగనన్న సైనికులు సిద్ధం కావాల్సిందిగా అయన కోరారు.వైసీపీ మరింతబలోపేతనికివైసీపీశ్రేణులుకలసి కట్టుగా, సమన్వయంతో పాటుపడాల్సిన సమయం ఆసన్నమయ్యిం ద న్నారు.అనంతరం బాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూ ఆర్ కోడ్ ఫ్లెక్సీని వారు ఆవిష్కరి ంచారు.ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ త్రిలోక్, నియోజక వర్గం బీసీ సెల్ అధ్యక్షుడు శివకుమార్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివన్న, ఎంపీపీ ఈరన్న,వైస్ ఎంపీపీలు క్రిష్ణమూర్తి,లలితమ్మ రంజిత,ఎంపీటీసీలుకెంచప్ప,నారాయణగౌడ, బసవనపల్లి, శివరం సర్పంచులు, ఇనగలూరు సర్పంచ్ నటరాజు,సీసీ గిరి సర్పంచ్ డిఎల్ యంజేరగౌడ్,వైసీపీ నాయకుడు హను మంతనపల్లి రామకృష్ణ రెడ్డి, మండల్ ఎస్సీ సెల్ నాయకుడునిద్రగట్టమంజునాథ్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,అధికసంఖ్యలోప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కుంచిటిగర సంఘం నాయకుడు గాళిదానెగౌడ కుమారుడి నామకరణ మహోత్సవం

– ముఖ్యఅతిథు లుగా అధ్యక్షులు అనంతరాజు దంపతులు హాలుకురు కాంతరాజులు



**అమరాపురం,జులై 31,మనంన్యూస్:** అమరాపురం మండలం,పుల్లీకుంట గ్రామానికి చెందిన వైసీపీనాయకుడు,కుంచిటిగర సంఘం నాయకుడు గాళిదానెగౌడ కుమారుడి నామకరణం, తలనీలలు మొహోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పుల్లీకుంట గ్రామంలో గురువారం జరిగిన శుభ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కుంచిటిగర సంఘం అధ్యక్షులు,రొళ్ల జడ్పీటీసీ బి.అనంతరాజు దంపతులు శ్రీమతి లక్ష్మీ,వైఎస్ఆర్సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు,సమాజ సేవకుడు హాలుకురు కాంతరాజు,వైసీపీ సీనియర్ నాయకుడు సోమనాథ్ రెడ్డి, ఇనగలూరు సర్పంచ్ నటరాజు,సీసీ గిరి సర్పంచ్ యంజేరగౌడ్,తమ్మడేపల్లి సర్పంచ్ సదానంద్ గౌడ,అమరాపురం సర్పంచ్ ఎం.వాగేష్, గుడిబండ మాజీ జడ్పీటీసీ జిబి శివకుమార్,వైసీపీ నాయకుడు రామకృష్ణ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్బంగా వారు చిన్నారిని దీవించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం వారు విందు భోజనంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు గణేష్,వైసీపీ,టిడిపి,కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



**బొమ్మనహాల్ జూలై 31 మనంన్యూస్ :** సమాజంలోని ప్రతి ఒక్కరూ పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక తహసిల్దార్ మునివేలు,ఎస్సై నభిరసూల్ పేర్కొన్నారు.గురువారం మండలంలోని శ్రీధరగట్ట గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రెవిన్యూ, పోలీస్ అధికారులు అవగాహన కల్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ పౌర హక్కులకుభంగంకలిగించడం చట్టరీత్యా నేరం, కావున ప్రతి ఒక్కరూ ఇతరుల హక్కులకు భంగం కలిగించకుండా వారి రోజు వారు పనులను చేసుకోవాలన్నారు.ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ లనుపట్టించుకోవద్దన్నారు.అలాగేగ్రామాల్లోఒకరికిఒకరు జీవనం సాగించాలని గొడవలకు అల్లర్లకు దూరంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. వివిధ అంశాలపైచర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బలరాం రెడ్డి,గ్రామరెవిన్యూఅధికారి నరసింహమూర్తి,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట



**పెనుగొండ/పరిగి జులై 31 (మనం న్యూస్) :** శ్రీ సత్య సాయి జిల్లా, పెనుగొండ నియోజకవర్గం,పరిగి మండల కేంద్రంలోని ఊటకూరు గ్రామంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం నూతనంగా నిర్మించి స్వామివారికి వేదమంత్రాల ఉచ్చరణలతో ప్రాణప్రతిష్ట చేశారు. మూడు రోజులు పూజలో భాగంగా మొదటి రోజు అఖండ దీపారాధన, గంగపూజ, దీప పూజ, సభ వందనం, గణపతి పూజ, స్వస్తి వాచనం, రక్త బంధనం, కళ శసాపన, నవగ్రహ దేవతా ఆహ్వానముజప పారాయణములు, జల క్షీరాధనవాసములు, మంగళ హారతి. రెండవ రోజు ప్రాత:కాలపూజ, ప్రాత: దీక్షహోమము, నవగ్రహ సుబ్రహ్మణ్య రుద్రహోమములు, నేత్రోన్మాలనము, ప్రదోష పూజ, సాయం దీక్ష హోమం, పారాయణము, ధాన్య, శయ్య, పుష్ప, పలవస్రావాసనము, యంత్ర స్థాపన, పూర్వక విగ్రహ ప్రతిష్టాపన. మూడవరోజు గురువారం స్వామివారి ప్రాణప్రతిష్టాపన, ప్రాతః కాలపూజ, దీక్ష హోమము, తత్వాన్యాస, జీవన్యాస హోమం, మహా పూర్ణహుతి, కుష్మాండా, అష్టభిలా, దేనుదర్శనము, అభిషేకము, కళశ ఉద్వాసన, విగ్రహాలంకారం, మహాపూజ, మంత్రపుష్పం, మహానివేదన, మహా మంగళహారతి కార్యక్రమా లతో వేదమంత్రాల ఉచ్చరణలతో స్వామివారికి పూజలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున జ్యోతులతో ఊరేగింపుగా వచ్చి స్వామివారికి పాత్రులయ్యారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతోస్వామివారిప్రాణప్రతిష్టాపన కార్యక్రమం అనంతరం భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కలిగింది. దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ముగించుకుని స్వామివారిని గ్రామంలోని వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కరించడం మా లక్ష్యం



తాహశీల్దార్ దేవేందర్ నాయక్

**నంబులపూలకుంట జులై 31 మనంన్యూస్ :** ప్రశ్న వీఆర్వోలు గ్రామాల్లో అందుబాటులో ఉండడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. జవాబు... వీఆర్వో కచ్చితంగా గ్రామాలలో రైతులుకి ప్రజలకి అందుబాటులో ఉండేలా ఆదేశించాం. ప్రశ్న గ్రామాలలో ప్రభుత్వ భూములు భూకబ్జా గురవుతున్నా యని ఆరోపణలు ఎక్కువగా వినపడుతుంది. జవాబు ఈ విషయం మీద మా కార్యాలయంలో ఉండే సిబ్బంది అందరికీ మీటింగ్ ఏర్పాటు చేశాం గ్రామాల్లో ఉండే ప్రభుత్వ భూములు రక్షించవలసిన బాధ్యత వీఆర్వో వాళ్లది తప్పకుండా ప్రభుత్వ భూములు కాపాడవలసిన బాధ్యత రెవెన్యూ వారి ది.ప్రశ్న మండల కేంద్రంలో రియల్ ఎస్టేట్ వారు పరిధిలో ప్రభుత్వ భూములను భూ అక్రముగురి కాకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటారు. జవాబు మండల కేంద్రంలో రియల్ ఎస్టేట్ వారు పరిధిలో ఉండే ప్రభుత్వ భూములు గుర్తించి త్వరలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తాం.ప్రశ్న మండల కేంద్రంలో చెరువులు, కుంటలు, వాగులు, వంకలు, ఆక్రమానికి గురి కాకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటారు.జవాబు చెరువులు కుంటలు ఇరిగేషన్ అధికారులతో సంప్ర దించి ఉమ్మడిగా హద్దులు ఏర్పాటు చేసి అక్రమ దారులపై చర్యలు తీసుకుం టాం.ప్రశ్న గతంలో ఒకరెవిన్యూ అధికారినిర్లక్ష్యం వల్లనరెవెన్యూసేవలు సామాన్యుడికికు అందుబాటు లేవని విమర్శలు ఉన్నాయి. జవాబు నేను బాధ్యత స్వీకరించే నుంచి ఇప్పుడు వరకు వర్గ బేధం బెద అభిప్రాయం లేకుండా ప్రతి ఒక్కరికి రెవెన్యూ సేవలను అందజేస్తున్నము. ప్రశ్న మండల ప్రజలకు రైతులకు మీ అభిప్రాయం ఏమిటి.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రెవిన్యూ యొక్క సేవలు ప్రజలకు రైతులకు వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారు సమస్యల పరిష్కరించడం మా లక్ష్యం.

## సంకల్ప్ సంపూర్ణ స్వాస్థ్య "బడి పిల్లల జాతీయ ఆరోగ్య అవగాహనా కార్యక్రమం



**హిందూపురం జులై 31 (మనం న్యూస్) :** శ్రీ సత్య సాయి జిల్లా చిన్న పిల్లల వైద్యుల సమాఖ్య వారి 29వ సంకల్ప్ సంపూర్ణ స్వాస్థ్య బడి పిల్లల జాతీయ ఆరోగ్య అవగాహనా కార్యక్రమం సేవామందిర్ లోని ఏ.యం. లింగన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారము నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయ ఉఫాధ్యాయినుల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు సమాఖ్య అధ్యక్షులు కార్యక్రమం కోఆర్డినేటర్ ,హిందూపురం ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ విశ్రాంత మెడికల్ సూపరింటెండెంట్ ,చిన్న పిల్లల వైద్యులు ,డా .కె .కేశవులు తెలిపారు.స్థానిక సీనియర్ చిన్న పిల్లల వైద్యులు ,సమాఖ్య కార్యదర్శి,చిన్నపిల్లల వైద్యులు డా .రామచంద్ర రావు ,సీనియర్ చిన్న పిల్లల వైద్యులు ఆదినారాయణ తెలిపారు.

# మున్సిపల్ పారిశ్శుద్ధ కార్మికుల కారుణ్య నియామకాలు



**హిందూపురం జులై 31 మనంన్యూస్** : హిందూపురం శాసన సభ్యులు పద్మభూషన్ శ్రీ నందమూరి బాలకృష్ణ కృషితో హిందూపురం మునిసిపల్ కార్యాలయం నందు ఒప్పంద కార్మికులుగా పనిచేస్తూ మరణించిన మరియు రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో విధులు నిర్వహించడానికి వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం కల్పించే విషయంలో పారదర్శకంగా అందించామని మున్సిపల్ చైర్పర్సన్ డిఈ రమేష్ కుమార్ కమిషనర్ మల్లికార్జున వెల్లడించారు. ప్రభుత్వం నుంచి 17 మందికి నియామక ఉత్తర్వులు అందించారు. అనంతరం నియామక ఉత్తర్వులు అందుకున్న కార్మికులు ప్రియతమ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ కమిషనర్ లు మాట్లాడుతూ శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో గత మూడు సంవత్సరాలుగా వీరి ఉద్యోగ నియామకాలు జరగలేదని గత ప్రభుత్వం వీరిని పట్టించుకోలేదన్నారు. ఉన్న పారిశుద్ధ కార్మికుల సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి మిగతా వారికి కూడా ఉద్యోగ అవకాశాల్లో కల్పిస్తామన్నారు. ఎక్కడా ఎవరికి డబ్బులు లేకుండా అవినీతిలేకుండా పారదర్శకంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లుసతీష్,టీడీపీనాయకులు దుర్గా నవీన్, సుమో సీనా, హరీష్ కుమార్, శానిటరీ ఇన్స్ పెక్టర్ నిజాముద్దీన్, హెల్త్ అసిస్టెంట్ కేశవ పాల్గొన్నారు.



## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం పూర్తి



**పెనుకొండ/పరిగి జులై 31 (మనంన్యూస్):** స్థానిక నియోజక వర్గం పరిదిలో పరిగి మండలం కోడిగేనహళ్లి పంచాయతీ పెద్దిరెడ్డిపల్లిలో గురువారం బీసీ సంక్షేమ శాఖ జౌళిశాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు 90 రోజులు మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి గృహంలో నిర్వహించిన పూజా కార్యక్రమానికి 140 మంది మహిళలు హాజరయ్యారు. 90 రోజులు నేటితో పూర్తి కావడంతో శిక్షణ పొందిన మహిళలకు త్వరలో ప్రభుత్వం తరపున కుట్టుమిషన్ కు, సర్టిఫికెట్ లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని కల్పించినందుకు మంత్రి సవితమ్మకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పరిగి మండలం కన్వీనర్ గోవింద్ రెడ్డి, ఎక్స్ ఎంపీపీ ఆదిశేషిరెడ్డి, బాలాజీ, సోమప్ప,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఖాసీం కుమారుడి వివాహంకు హాజరైన వెంకట్రామిరెడ్డి

**పామిడి జులై 31 మనంన్యూస్** : స్థానిక మండల పరిధిలోని వైఎస్ఆర్సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కొండాపురం ఖాసీం కుమారుడి వివాహ%శీ%కు హాజరై నూతన వధువు వరువులను ఆశీర్వాదించిన గుంతకల్ మాజీ ఎంఎల్ఏ వెంకట్రామిరెడ్డి వైఎస్ఆర్సీపీ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి,టౌన్ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి , మండల కన్వీనర్ రామకృష్ణ నాయక్ , ఎంపీపీలు, జడ్పీటీసి లు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లు,వైస్ఎంపీపీలు,సర్పంచ్లు,మండలకన్వీనర్లు,నియోజకవర్గస్థాయి నాయకులు,పార్టీ జిల్లా మండల వివిధ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ, వార్డునాయకులు,కార్యకర్తలు,అభిమానులుభారీసంఖ్యలోపాల్గొనడం జరిగింది,



# రిటైర్డ్ ఉద్యోగులకు అనంత కృతజ్ఞతలు ఆత్మీయ సత్కారం



**అనంతపురం, కలెక్టరేట్ జులై 31 మనంన్యూస్ :** ప్రభుత్వ సర్వీస్ కాలం లో దశాబ్దాల కాలంగా విశిష్ట సేవలు అందించి నేడు పదవి విరమణ చేసిన వివిధప్రభుత్వ ఉద్యోగులకు ఆత్మీయ సన్మాన సభా కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ పాల్గొన్నారు. ఈసందర్భంగా పదవి విరమణ చేసిన ఉద్యోగులకు తొలుత ఇన్చార్జి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంఇంచార్జ్ కలెక్టర్ మాటా ్లడుతూ పదవి విరమణ చేసిన ప్రతి ఉద్యోగి తమ భావి జీవితం ఆనందంగా గడపాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా వివిధ శాఖల్లో ప్రభుత్వ విధులు నిర్వర్తించి ఈ రోజు పదవి విరమణ పొందిన 15 మంది ఉద్యోగస్తుల సేవలను గుర్తించి ఒక మంచి వాతావరణం లో జిల్లాప్రభుత్వ యంత్రాంగం తరపున ఆత్మీయ సత్కారంకార్యక్రమం నిర్వహించడం ఎంతో హర్షణీయం అని అన్నారు. ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరిగా ఉంటుందని తెలిపారు. పదవి విరమణ తర్వాత ఉన్న శేష జీవితాన్ని తమకుటుంబసభ్యులమధ్యనసుఖసంతోషాలతో గడపాలని సూచించారు. అలాగే పదవి విరమణ అనంతరం సమాజసేవకు దోహదపడాలని ఆకాం క్షించారు. ప్రస్తుత ఉద్యోగులకు పదవి విరమణ ప్రయోజనాలు పొందేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. సుదీర్ఘ కాలం పాటు ఎంతో అంకితభావంతో ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు సేవలు అందించి ప్రభుత్వ యంత్రాంగంచేపట్టిన కార్యక్రమాల్లో తమవంతుగా విధులతో భాగస్వాములై శ్రమించి ఆ కార్యక్రమాలన్నీ విజయవంతం చేయుటకు కృషి చేసి నందుకు ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగావారికి కృతజ్ఞతలు తెలిపారు. డిఆర్ఓ మరియు అసిస్టెంట్ కలెక్టర్ కూడా రిటైర్డ్ ఉద్యోగుల సేవల గురించి మాట్లాడారు. భవిష్యత్ కాలంలో ఆయురారోగ్యాలతో తమ ఆశయాలను లక్ష్యాలను నెరవేర్చుకు నేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఆ తర్వాత పలువురు పదవి విరమణ చేసిన ఉద్యోగులు మాట్లాడుతూ తమ వృత్తి ధర్మంలో చేసిన సేవలను గుర్తించి ఈరోజు గౌరవ ప్రదంగా ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొనడంఎంతోసంతృప్తినిచ్చి ఆనందంగా ఉందని తమ భావాలనువ్యక్తం చేసి జిల్లాయంత్రాంగంనకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పదవి విరమణ చేసినఉద్యోగులను అభినందిస్తూ వారికి శాలువాలు కప్పి మెమెంటోజ్ఞాపికతో పాటు మొక్కను అందజేసి వాటిని సంరక్షించాలని తెలిపారు. అలాగే పదవి విరమణ చేసిన ఆయా కుటుంబాలతో ఫోటో సెషన్స్ కార్యక్రమం జరిగింది. చివరిగా జిల్లాను హరిత అనంత గా తీర్చి దిద్దేందుకు తమవంతుగా కృషిమని కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మలోలా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్, కలెక్టరేట్ ఏ.ఓ. అలెగ్జాండర్ వివిధ శాఖల అధికారులు పదవి విరమణ చేస్తున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు మరియు వారి శ్రేయోభిలాషులు,మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న వాల్మీకి అధ్యక్షులు




**రాయదుర్గం జులై 31 మనం న్యూస్ :** నియోజకవర్గం లోని గుమ్మగట్ట మండలం, పులకుంట గ్రామంలో మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవా సమితి సంఘం అధ్యక్షులు బండి కిష్టప్ప, ఆ సంఘం సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం పలుకుతూ అధ్యక్షులు బండి, తదితరులను సన్మానించారు. ఈ నేపథ్యంలో మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి తన భక్తిని చాటుకున్నారు. గురువారం గుమ్మగట్ట మండలం పులకుంట గ్రామంలో స్థానిక వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం కమిటీ సభ్యులు మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామ వాల్మీకి సంఘం కమిటీ సభ్యులు, ఆ సామాజిక వర్గం పెద్దలు, యువకుల పిలుపుమేరకు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులుగా ఆ సేవాసమితి ఉపాధ్యక్షుడు మలకన్న, న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, సభ్యులతో కలిసి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని వాల్మీకి విగ్రహంకు ప్రత్యేక పూజలు చేశారు. ఆ గ్రామ వాల్మీకిసంఘంకమిటీ,సభ్యులుఅర్చకుల మంత్రోచ్చారణ,వేదమంత్రాలతోప్రత్యేకపూజల అనంతరం మహర్షి విగ్రహమును ఆవిష్కరించి వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణ తదితర అంశాలపై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంక్షేమ సేవాసమితి సభ్యులు మాజీ కౌన్సిలర్‌పై తోట సిద్ధప్ప, విశ్రాంతిఆర్మీఉద్యోగి వాల్మీకి జోగప్ప, బోయపాటి మురళి, అజయ్ టైలర్ రఘు, పై తోట ముత్తప్ప, గొల్లపల్లి వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.



# రాగి పంట సాగు విస్తీర్ణాన్ని పెంచండి

– జిల్లా వ్యవసాయ శాఖ వనరుల కేంద్రం సహాయ సంచాలకులు శైల కుమారి

**మడకశిర,జులై 31,మనంన్యూస్:** మడకశిర మండలంలో రాగి పంటల సాగు విస్తీర్ణంను బాగా పెంచాలని జిల్లా వ్యవసాయ శాఖ వనరుల కేంద్రం సహాయ సంచాలకులు శైల కుమారి తెలిపారు. మడకశిర పట్టణంలోని మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో గురువారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూవిత్తన శుద్ధికి జీవన ఎరువులు అయినా రైజోబియం, ఆసిటోబాక్టర్, పి ఎస్ బి వంటి జీవన ఎరువులను వాడటం వలన 15% ఎరువులను ఆదా చేసుకోవచ్చన్నారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను ఉపయోగించడం వలన భూసార పరిరక్షణతో పాటు వేరే వాళ్ళ మీద అయ్యే ఖర్చును తగ్గించుకోవచ్చుని ఆమె రైతులకు పలు సూచనలు,సలహాలునిచ్చారు. అదేవిదంగా అన్ని పంటల్లో కూడా నానో యూరియా, నానో డీఏపీ ఉపయోగించడం వల్ల నేల ఆరోగ్యంతో పాటు పెట్టుబడి కూడా తగ్గుతుందని ఆమె తెలిపారు. అనంతరం వ్యవసాయంలో నూతన సాంకేతిక ఓరవడలు డ్రోన్ ద్వారా మందుల పిచికారి, ఎరువుల పేద జల్లడం వంటి చేయడం వలన కూలీల ఖర్చులుతగ్గించుకోవచ్చుఅన్నారు. పంటల్లోవచ్చేతెగులను చీడను గుర్తించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన అప్స్ యాప్ ను వినియోగించి రైతులే తెగులను నిర్ధారించి పురుగుమందులను పిచికారి చేసుకోవచ్చన్నారు. రాగి పంటను ప్రభుత్వమే క్వింటల్ ధర రూ 4,900/–చొప్పున కొనుగోలు చేస్తుందని కాబట్టి రైతులు రాగి పంటను విరివిగా సాగు చేయాలని ఆమె



సూచించారు. వేరుశనగ విత్తు కోవడానికి ఇంకా వారం గడువు ఉందని తెలిపారు. కందులు సాగు చేసే రైతులు వరుసల మధ్య దూరం తగ్గించి మూడులేదానాలుగుఅడుగులుపెట్టుకొనివిత్తుకోవాలనిసూచించారు. అనంతరం వేరుశెనగ, రాగి, మొక్కజొన్న, కంది పంటలలో తీసుకోవలసిన మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వడ్డే తిమ్మప్ప, వ్యవసాయ విస్తరణ అధికారి కౌసర్, మల్టీపర్పస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ స్రవంతి, నాగలక్ష్మి, రవి, రైతులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో ఓ నిండు పసి ప్రాణం బలి

**– రవాణా ,పోలీసుల ,అధికారుల నిర్లక్ష్యానికి ఇది ఒక నిదర్శనం అంటున్న స్థానికులు – పరిమితికి మించి విద్యార్థుల ప్రాణాలతో చల్లగా అటమాడుతున్న ఆటోలు**



**పామిడి జులై 31 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని కల్లూరు గ్రామపంచాయితీ పరిధిలో ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో ఒక పసి ప్రాణం విల విల లాడి ప్రాణం వదిలింది, అ పసి బిడ్డ మరణంతో ఒక్కసారిగా విద్యార్థుల తల్లిదండ్రుల ప్రాణాలు గుప్పిటలో పెట్టుకొని మనసు జలదరించాయి , స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కల్లూరు స్థానికంగా నివసిస్తున్న నాయుడు ,సుజాత ,దంపతుల కూతురు జ్యోస్న విద్యామందిరంలో 4 వ తరగతి చదువుతోంది ప్రతిరోజులాగే పరిమితికి మించి విద్యార్థులను ఆటోలో తీసుకెళ్ళి సాయంత్రం ఇంటికి దిగి వెల్లె సమయంలో ఆటోలో నుండి కిందకు దిగుతుండంగా జారీ కిందపడింది అది గమనించని డ్రైవర్ పాప మిధ పోనివ్వడంతో జాప్యన గిలగిల కొట్టుకుంటూ ప్రాణాలు విడిచింది ,అధిచూసిన స్థానికులు బెంబేలెత్తిపోతున్నారు,పోస్టు మార్టం నిమిత్తం స్థానిక పామిడి ప్రభుత్వ సామాజిక వైద్యశాలకు తరలించారు,ఇదిలా వుండగా స్థానికులు అన్ని పాఠశాలలకు వెల్లి విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పరిమితికి మించి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇన్ని ఆటోలు విచ్చల విడిగా తిరుగు తున్నాయి, అంటే అది కేవలం మాముల్లకు ఆశపడి వదిలేసిన రికార్డుల్లోలేని ఆటోల ప్రభావమే అని అధికారుల నిర్లక్ష్యంతోనే ఇన్ని ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి అని స్థానికులు వాపోయారు,

## పదవి విరమణ పొందిన మండల ఇంజనీరింగ్ అధికారికి ఘన వీడ్కోలు



**డి. హీరేహాళ్ జూలై 31 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు విధులు నిర్వహిస్తున్న మండల ఇంజనీరింగ్ అధికారి సుధాకర్ పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు అక్కడి ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు ఘనంగా పూలమాలతో శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ అనేది సహజమని అన్నారు. విధులలో భాగంగా ఉద్యోగరీతిగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి ఆయన చేసినటువంటి సేవలను వారు కొనియాడారు. అందరితో మమేకమై అందరిని ఆప్యాయంగాపలకరిస్తూ నవ్వుతూ నవ్విస్తూ విధుల్లో ఆయన చురుగ్గా ఉంటూ ప్రతి పనిని బాగా చేసేవరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది సచివాలయ సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నీక్ కళాశాలలో స్పాట్ అడ్మిసన్లుకు దరఖాస్తులు ఆహ్వానం

**– ప్రిన్సిపాల్ రాధాక్రిష్ణ**

**మడకశిర,జులై 31,మనంన్యూస్:** మడకశిర మండలం,కె.గుండుమల ప్రభుత్వ పాలిటెక్నీక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ యు.రాధాక్రిష్ణ తెలిపారు.గురువారం అయన విలేకరులతో మాట్లాడుతూ గుండుమల పాలిటెక్నీక్ కళాశాలలో మిగిలి ఉన్న సీట్లకు గాను స్పాట్ అడ్మిషన్ చేపట్టడం జరుగుతుందన్నారు.పదవ తరగతి ఉత్తీర్ణత లేదా ఇంటర్ పెయిల్ అయిన అభ్యర్థులు అర్హులని అలాంటి వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఆగస్టు నెల 5న స్పాట్ అడ్మిషన్లు జరుగుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ 10వ తరగతి మార్క్ లిస్టు,టిసి,స్టడీ ఆదాయం,కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు బీసీ,ఓసీ వర్గాలకు చెందినవారు రూ 5800/- ,ఎస్సీ,ఎస్టీవర్గం వారు రూ 5050.రుసుము చెల్లించి ప్రవేశం పొందాలన్నారు.కావున మడకశిర పట్టణం,గ్రామీణ ప్రాంతాలకు చెందిన అభ్యర్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ది పొందాల్సిందిగా ప్రిన్సిపాల్ కోరారు.ఆగస్టు 1నుంచి 4 వరకు మాత్రమే ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలు కోసం 9505504206, 7382171315, నంబర్లకు ఫోన్ చేసి సంప్రదింల్సిందిగా ప్రిన్సిపాల్ తెలిపారు.

## బిజెపి పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మండల బిజెపి నాయకులు

**నల్లచెరువు జులై 31 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశానికి మండలం బిజెపి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ కు జిల్లా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమింపబడ్డ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు పుట్టపర్తి బిజెపి కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య



కుమార్ యాదవ్, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వంశీకృష్ణ,మాజీ ఎమ్మెల్యే పార్థసారథి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇందులో భాగంగా మండల బిజెపి నాయకులు రాష్ట్ర అధ్యక్షులకు దృశ్యాలతో సన్మానించి శ్రీ పాలపాటి దీన్నే ఆంజనేయస్వామి చిత్రపటాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రతి గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. సమిష్టిగా పార్టీని ముందుకు నడిపించాలని రాబోయే ఎన్నికల్లో సర్పంచ్,ఎంపీటీసీ, జడ్పిటిసి, వివిధ స్థానాల్లో పోటీ చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు బార్ ఇంతియాజ్ అహ్మద్,ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు జరిపిటి శంకర, ఎగ్జిక్యూటివ్ నెంబర్ రమణ,జిల్లా ఎస్ క్యూటీ నెంబర్ భయ్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమం...

**టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్**

**సింగనమల జులై 31 మనంన్యూస్ :** సింగనమల మండలం బండమీద పల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగు దేశం అనే కార్యక్రమాన్ని సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనుల గురించి తెలియజేసి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదో తెలుసుకోవడంతో పాటు రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ తల్లికి వందనం పథకాల అమలు చేయడం మహిళలు చాలా సంతోషంగా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆగస్టులో అన్నదాత సుఖీభవ ఉచిత బస్సు అమలు చేయబోతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్, కాయల జయరాం, వెంకటరాముడు యాదవ్, రామన్న యాదవ్, ఎస్సీ సెల్ డాల్ వీరనారాయణ, నగురూరు పెద్దన్న టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బీజేపీని రాష్ట్రంలో బలోపేతం చేస్తాం..

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎస్ మాధవ్‌ను ఘనంగా సత్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**



**ధర్మవరం జులై 31 మనం న్యూస్ :** రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేస్తామనిబీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎస్.మాధవ్ అన్నారు. గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎస్. మాధవ్ పుట్టపర్తిలో పర్యటించారు. ఈ సందర్భంగా బీజేపీ నేత రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆయనను ఘనంగా సత్కరించారు. ధర్మవరం నుంచి పట్టు వస్త్రాలు, నిమ్మలకుంట నుంచి తోలు బొమ్మలు మాధవ్ కు బహుకరించారు. మాధవ్ ను ఆత్మీయంగా స్వాగతించి ధర్మవరం నియోజకవర్గపు ప్రత్యేకతను ప్రతిబింబించే అందమైన పట్టు వస్త్రాలు, నిమ్మలకుంట గ్రామంలో తయారయ్యే ప్రసిద్ధి పొందిన వాల్ హంగింగ్ లెదర్ పెప్పెట్లు (చర్మ కళా ఉత్పత్తులు) బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మాధవ్‌కుఅందించిన ఈ బహుమతులు ధర్మవరం ప్రాంతకళ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయి. ముఖ్యంగా నిమ్మలకుంట చర్మ కళా ఉత్పత్తులు భారతీయ హస్తకళల గొప్పతనాన్ని చూపిస్తాయనీ, బీజేపీ నాయకత్వం స్థానిక కళలను ప్రోత్సహించేందుకుకట్టుబడి ఉందని సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి అన్ని స్థాయిల్లో కృషి చేస్తానన్నారు. ధర్మవరం నుంచి తమకు అందినఆదరణతనకుఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు.

# స్మశాన వాటిక సమస్యను పరిష్కరించండి



**మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్‌కు ప్రజల విన్నపం**

**ధర్మవరం జులై 31 మనంన్యూస్ :** తమ వీధులకు స్మశాన వాటిక లేక తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని 28వ వార్డుకు చెందిన ప్రజలు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. గురువారం ధర్మవరం పట్టణంలోని 25,26,27,28 వార్డులలో మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం జరిగింది. 25 వ వార్డు ఎర్రగుంట సర్కిల్, పార్థసారథి నగర్ సచివాలయం, 26వ వార్డు లక్ష్మీ చెన్నకేశవపురం సచివాలయం, 27వ వార్డు ఇందిరమ్మ కాలనీ షాది మహల్, 28వ వార్డు కేతిరెడ్డి కాలనీ సచివాలయం వద్ద గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. హౌస్ మ్యాపింగ్, కొత్త రేషన్, కార్డులు, పింఛన్లు ఇళ్ల స్థలాలు వంటి సమస్యలపై ఎక్కువగా అర్జీలు ఇచ్చారు. స్థానిక దేశం నాయకులు ఈ సమస్యలను పుస్తకంలో ప్రత్యేకంగా నోట్ చేసుకొని శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. శ్రీరామ్ అర్జీదారులతో ఓపిగ్గా మాట్లాడి కొన్ని సమస్యలకు నిర్ణీత గడువులోగానే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. మరికొన్ని సమస్యల పరిష్కారానికి సమయం పడుతుందని స్పష్టత ఇచ్చారు. ఈ కార్యక్రమం ఏర్పాటుపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కేతిరెడ్డి కాలనీ వాసులు తమ ప్రాంతంలో స్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పట్టణం మధ్యలో ఉన్న స్మశాన వాటికలో కూడా స్థలం లేదన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని శ్రీరామ్‌కు విజ్ఞప్తి చేయగా.. కచ్చితంగా దీని గురించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి అనువైన స్థలం చూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తున్న సమస్యల్లో చాలా వరకు పరిష్కరించదగినవి ఉన్నాయన్నారు. కొన్ని సమస్యలు ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏడాది పాలన తర్వాత ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకోవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందన్నారు. అయితే వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత స్థానిక నాయకులు తీసుకునే విధంగా చూస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమం ప్రారంభమైందని, సచివాలయాల పరిధిలో సమస్యలు స్వీకరించిన తర్వాత వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు.



# బదిలీపై వెళ్లిన గ్రామ ఉద్యాన సహాయకులు శివకుమార్ సేవలు మరచిపోలేనివి

బదిలిపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి రమ్య. - పంచాయతీ కార్యదర్శి రమ్యకు గ్రామ ఉద్యాన సహాయకులు శివకుమార్‌కు ఘన సన్మానం



**అగళి,జులై 31,మనంన్యూస్:** అగళి మండల పరిధిలోని రావుడి కొమరేపల్లి సచివాలయాలలో గ్రామ ఉద్యాన సహాయకులుగా శివకుమార్ విధులు నిర్వహిస్తూ చేసిన సేవలను తాము ఎన్నటికీ మరచి పోలేమని అలాగే పంచాయతీ కార్యదర్శిగా రమ్య ఉత్తమ సేవలందించారని పంచాయతీ సర్పంచులు బసవరాజు సుజాత రామన్న ఎంపీటీసీ లింగమ్మ బసవరాజు పేర్కొన్నారు.సాధారణ బదలిలో భాగంగా ఇక్కడినుంచి నరసంబూది గ్రామ ఉద్యాన సహాయకులుగా శివకుమార్ మడకశిర మండలం ఆమిదాలగొంది పంచాయతీకి బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి రమ్య కు కొమరేపల్లి పంచాయతీలో గురువారం వారం వీడ్కోలు సన్మాన సభను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లిన రమ్య,శివకుమార్ లకు అలాగే నూతనంగా బదిలీపై వచ్చిన పంచాయతీ కార్యదర్శి మహేష్, గ్రామ ఉద్యాన సహాయకులు కృష్ణమూర్తికి,సర్పంచులు ఎంపీటీసీ శాలువాలు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా బదిలీపై వెళుతున్న వారు మాట్లాడుతూ అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు తమకు క్రమ శిక్షణతో కూడిన విధులు నిర్వహణ నేర్పించారని, రైతులు ప్రజలు మంచిగా సహకరించారని అందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు.తాము తెలిసో తెలియక ఏవైనా చిన్న చిన్న పొరపాట్లు చేసిన వాటిని మన్నించి మంచి సర్వీస్ అందించారని వారు కొనియాడారు. వారి స్ఫూర్తితో తాము మంచి పేరు తెచ్చుకుంటామన్న మనో ధైర్యం నింపిన అధికారులు ప్రజాప్రతినిధులకు తాము ఎంతగానో రుణపడి ఉంటామని వారు తెలిపారు. అదేవిదంగా తమకు అన్ని విధాలుగా సహాయ సహ కారాలు అందిస్తూ, ప్రోత్సాహించిన మార్గ దర్శకులు అధికారులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచులు బసవరాజు సుజాత రామన్న ఎంపీటీసీ నింగమ్మ బసవరాజు గ్రామ ప్రజలు రైతులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బతుకు జీవనం కోసం దేశం దాటి వెళ్లి విగతజీవిగా సొంత ఊరికి రాక

తల్లడిల్లుతున్న కుటుంబ సభ్యులు, స్నేహితులు



**తనకళ్ళు,జులై 31 (మనంన్యూస్ ):** మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్లో దారిలో నివాసం ఉంటున్న పఠాన్ నూరు (35) బ్రతుకు తెరువు కోసం దేశం దాటి కత్తర్ లో డ్రైవర్ ఉద్యోగం చేసుకుంటూ జీవినము సాగిస్తూ ఉండేవారు అని ఏమైనదొ ఏమో రూమ్లో ఉన్న స్నేహితుడు గురువారం చనిపోయారు అని ఉదయం ఇంటి సభ్యులకు తెలిపారు అని సమాచారం.విషాదచా యాలు అలుముకున్న మండల కేంద్రం:-కుటుంబ సభ్యలను వదులుకుని కష్టం శ్రమే ఫలితం అన్నట్లుగా దేశం దాటి వెళ్లి డ్రైవర్ ఉద్యోగం చేసుకుని కుటుంబంలో ఉన్న కొద్దిపాటి అప్పులను తీర్చి ఇంకా మూడనెలలో ఇంటికి వస్తాను అని కుటుంబ సభ్యులకు మాట ఇచ్చి అంతలోనే చనిపోయారు అనే వార్త విన పడడంతో మండల ముస్లిం సోదరులు కుటుంబ సభ్యులు అంతులేని దుఃఖంతో చిన్న పిల్లలు ఇద్దరు కూతుర్ల అనగా సనా సిద్ధిక, ఆరవ తరగతి అయేషా సిద్ధిక నల్లవ తరగతి చదువుకున్న సమయంలో ఇంటి యజమాని తండ్రి చనిపోయారు అని పిల్లలకు దిక్కెవరు అని కుటుంబ సభ్యుల రోధనలతో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# సోమందేపల్లి మండల ఎంపీపీ మనవడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్



**సోమందపల్లి జులై 31 మనంన్యూస్ :** సోమందేపల్లి మండల ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం మనవడు, ఉప సర్పంచ్ వేణుగోపాల్ తనయుడు (కనిష్క్ దేవ్) మొదటి జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ గజేంద్ర నారాయణరెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ఫైనాన్స్ సిబ్బంది దాడి చేశారని ఫిర్యాదు

**చిలమత్తూరు, జులై 31, మనంన్యూస్ :** హిందూపురం ఫైవ్ స్టార్ ఫైనాన్స్ కు చెందిన సిబ్బంది తమపై దౌర్జన్యం చేసి దాడి చేశారని మండల పరుధి లోని చిలమత్తూరు పంచాయితీ లాలేపల్లికి చెందిన జి. శివమ్మ, శంకర్ రెడ్డి దంపతులు స్థానిక పోలీస్ స్టేషన్ లో గురువారం ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం ఫైవ్ స్టార్ ఫైనాన్స్ మేనేజర్ తో పాటు సిబ్బంది తమ కుటుంబ సభ్యులు లేని సమయంలో ఇంటికి వచ్చి తీసుకున్న అప్పు కట్టాలని తనపై దౌర్జన్యం చేసినట్లు బాధితురాలు శివమ్మ తెలిపారు. తన కొడుకులు వచ్చిన తరువాత 20 రోజులు గడువు కోరినట్లు తెలిపారు. అయినప్పటికీ ఫైనాన్స్ సిబ్బంది వినకుండా మరోసారి తన కొడుకులతో గొడవపడినట్లు తెలిపారు. తమ వద్ద ఉన్న 50 వేల రూపాయలు డబ్బులు, సెల్ ఫోన్ లాక్కొని తమను కొట్టినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు.



# మాల మహానాడు నగర అధ్యక్షుడిగా జూటూరు మారుతి



**అనంతపురం జులై 31 మనం న్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలో మాలల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ మాల ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా మాలల ఐక్యత ర్యాలీ జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి మున్సిపల్ కార్యాలయం రోడ్డు మీదుగా సప్తగిరి సర్కిల్ నుండి ఉపాధ్యాయ భవనం వరకు జరిగింది. ఈ ర్యాలీ అనంతరం ఉపాధ్యాయ భవనంలో మాలల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించుకున్నారు.మాల మహానాడు అనంత పురం నగర అధ్యక్షుడిగా జూటూరు మారుతిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర శాశ్వత ఉపాధ్యక్షులు దాసరి రామమూర్తి, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.వి. చలపతి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు జొల్లు ఓబుల రాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి బాలరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు జయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షుడ అరకు ఏసుపాదం, జిల్లా కమిటీ యువజన అధ్యక్షుని బండారు మనోజ్ కుమార్, యూత్ ప్రధాన కార్యదర్శి బిల్లా దామోదర్, అర్బన్ టౌన్ ప్రధాన కార్యదర్శి బిల్లా అజయ్ కుమార్,యాడికి సురేష్ రవికుమార్ఇల్లూర్ రమేష్, నలుమూలల నుండి మాల సోదర, సోదరీమణులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తలనిలలు నామకరణ మహొత్సవంలో వైసీపీ శ్రేణులు



**అమరాపురం,జులై 31,మనంన్యూస్:** అమరాపురం మండలం,పుల్లీ కుంట గ్రామంలో గురువారం జరిగిన వైసీపీ నాయకుడు గాలిదానేగౌడ్ కుమారుడి నామకరణం,తల నిలలు శుభ కార్యక్రమాలకు వై ఎస్ఆర్సీపీ జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్,అమరాపురం సర్పంచ్,మందలపల్లి సర్పంచ్ అశ్వర్థ నారాయణ తదితరులు హాజరై చిన్నారిని దీవించారు.కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియ జేశారు.అనంతరం వారు విందు భోజనంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కుంచిటిగర సంఘం డైరెక్టర్ రామలింగప్ప, నాయకులు యాంజరప్ప,లోకేష్, స్టూడియో బోజే గౌడ,నాయక్,యాదవ్,ఉప సర్పంచ్ వెంకటరమణప్ప, తదితరులు పాల్గొన్నారు.



# సానిపల్లి రమేష్ రెడ్డిని పరామర్శ

– మాజీ మంత్రి,వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్



**రొద్దం జులై 31 మనం న్యూస్ :** రొద్దం మండలం సానిపల్లి పంచాయితీ సానిపల్లిగ్రామంలోవైసిపినాయకుడురమేష్‌రెడ్డిప్రమాదవశాత్తు గాయపడ్డడంతో,చికిత్సఅనంతరంరమేష్‌రెడ్డి స్వగృహానికి గురువారం మాజీ మంత్రి,వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ వెళ్లి రమేష్ రెడ్డి ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఉషశ్రీ చరణ్ వెంట రొద్దం,పెనుకొండ మండలాల ప్రజా ప్రతినిధులు, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఇంటికి తమ అభిమాన హీరో నారా రోహిత్

**అగళి,జులై 31 మనం న్యూస్:** ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఇంటికి తమ అభిమాన హీరో నారా రోహిత్ ఆహ్వానం మేరకు తన అభిమాన నటులు, అభిమాన హీరో నారా రోహిత్ గురువారం అనంతపురం లోని ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు నివాసానికి చేరుకొన్నారు. మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలక మండలి సభ్యులు ఎం.ఎస్.రాజు సంతోషాన్ని వ్యక్తం చేశారు.అనంతపురం లోని తన నివాసానికి నారా రోహిత్ విచ్చేసి,ఆప్యాయంగా పలకరించి,తన యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఎం.ఎస్.రాజు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఎం.ఎస్.రాజు కుటుంబ సభ్యులుతో నారా రోహిత్ ప్రత్యేకంగా ఫోటో దిగి తమ అభిమాన కుటుంబాన్ని సంతోషపర్చారు.హీరో నారా రోహిత్ తోపాటు ఎంఎస్.రాజు నివాసానికి ప్రముఖ నటులు రఘు కారుమంచి కూడా వచ్చి, ఎం.ఎస్.రాజుతో కాసేపు సరదాగా ముచ్చటించారు. నారా రోహిత్, రఘు కారుమంచి లు అసెంబ్లీ ఎన్నికల్లో ఎం ఎస్ రాజు తరుపున ఎన్నికలు ప్రచారం నిర్వహించిన విషయం తెలిసిందే, ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు గెలుపులో వారు కూడా సమిష్టిగా కృషి చేశారు.



## అంగరంగ వైభవంగా దేగల వారి పెళ్లి వేడుకలు



**సింగనమల జులై 31 మనంన్యూస్ :** అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి తమ్ముడు దేగల శ్రీనివాసులు కుమార్తె లావణ్య వెడ్స్ శివ వివాహ వేడుక అనంతపురంలోని బల్ల కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాజీ ఎమ్మెల్సీ పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వై వి బి రాజేంద్ర ప్రసాద్ అనంతపురం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ సింగనమల నియోజకవర్గం ద్వి సభ్య కమిటీ సభ్యులు ఆలం నరస నాయుడుగారు ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటి మడుగు కేశవరెడ్డి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శులు రామలింగారెడ్డి గాజుల అదేన్న తలారి ఆదినారాయణ పర్వతనేని శ్రీధర్ బాబు మాజీ మంత్రి శమంతకమణి మాజీ ఎమ్మెల్యే యామిని బాల బలపనూరు అశోక్ వైసీపీ నాయకులు మహాలక్ష్మి శ్రీనివాసులు లాయర్ ఈశ్వర్ రెడ్డి గుర్రం లక్ష్మీనారాయణ మాసూల్ చంద్రమోహన్ అట్టే రామాంజనేయులు కొయ్యగూర పెద్దన్న తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించడం జరిగింది

## ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయండి

**ఓడి చెరువు, జులై 31, మనం న్యూస్:** విద్యారంగ ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఆగస్టు 2వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఫ్యాప్టో చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, సెక్రటరీ జనరల్ గౌస్ లాజమ్ తెలిపారు. ఈరోజు వర్చువల్ గా జరిగిన ఫ్యాప్టో సర్వసభ్య సమావేశం నందు వారు మాట్లాడారు.. ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో సంఘ సభ్యులు కోనంకి అశోక్,షర్ఫోద్దీన్, శ్రీనివాసులు, సుధాకర్, చంద్ర, బి.హరి ప్రసాద్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సురేంద్ర ,షమీవుల్లా ,రామక్రిష్ణ, వెంకటేష్ , శివకుమార్,వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మర్యాదపూర్వకంగా కలిసిన కుంచపు సురేష్



**పుట్టపర్తి జులై 31 మనం న్యూస్:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ పివీ మాధవన్ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమగుట్ట విష్ణువర్ధన్ రెడ్డిని బిజెపి ఒడిసి మండల ప్రధాన కార్యదర్శి కుంచపు సురేష్ గురువారం పుట్టపర్తిలో మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సురేష్ కు సూచించారు

## తెదేపాతోనే సమస్యలు పరిష్కారం

బండమీదపల్లిలో మీ సమస్య-మా బాధ్యత

**రాప్తాడు, జులై 31, మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీ తోనే గ్రామీణుల సమస్యలుపరిష్కారం అవుతాయని తెదేపా మండలం పార్టీ కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. గురువారం బండమీదపల్లిలో స్థానికుల సమస్యల పరిష్కారం కోసం మీ సమస్య -మా బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఇంచార్జ్ ధర్మవరపు మురళి సూచనల మేరకు సమావేశం ఏర్పాటు చేశామన్నారు. స్థానికులు విన్నవించిన సమస్యలు వెంటనే పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. సమావేశంలో సామాజిక పింఛన్లకు 75, పక్కా గృహాలుకు 23,గ్యాస్ నగదు కోసం 44, భూ సమస్యలు 11, రేషన్ కార్డులకు 8, తల్లికి వందనకు 18, ఉపాధి హామీకి 5 అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల గోపాల్, బ్రహ్మానందరెడ్డి, మాజీకన్వీనర్నారాయణస్వామి, భోగినేపల్లి రాము, ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్ నాయుడు,స్టోర్డీలర్లుమణికంఠ,నారాయణస్వామి,వెంకటరాముడు, రాజేంద్ర ,కదిరప్ప, నారాయణప్ప,వీఆర్వోలు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.



# దోపిడీకి కేరాఫ్ చంద్రబాబు,సవితమ్మ,కూటమి నాయకులు

- చంద్రబాబు సూరిటి మోసం గ్యారెంటి...ఇంటింటికి వంచన - మాజీ మంత్రి, వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉష శ్రీ చరణ్

- స్కాన్ చేయండి....చంద్రబాబు మోసపూరిత హామీల వలన మీ కుటుంబం ఎంత నష్టపోయిం..? మీరే తెలుసుకోండి...?





**గోరంట్ల జూలై 31 మనంన్యూస్ :** దోపిడీకి కేరాఫ్ ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రిసవితమ్మ..కూటమి నాయకులని,రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ.....సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని,కూటమిప్రభుత్వం పై మాజీ మంత్రి , జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ మండిపడ్డారు .మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీమంత్రి ఉషాశ్రీ చరణ్ గోరంట్ల మండలంలోని గడ్డం తండా, మందలపల్లి,కరావుల పల్లి తండా, గంగంపల్లి, పులేరు, వెంకటరమణ పల్లి, పుట్టగుండ్లపల్లి పంచాయతీలలో స్థానిక వైయస్ఆర్సీపీ నాయకులతో కలిసి బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా క్యూఆర్ కోడ్ నుఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ దోపిడీకి కేరాఫ్ అడ్రస్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ కూటమి నాయకులని, రాష్ట్ర ప్రభుత్వం 2024 ఎన్నికలలో అమలు చేయలేని హామీలను గుప్పించి ప్రజలను మోసం చేశారని సంక్షేమ పథకాలు అందించాలంటే ఆంధ్రప్రదేశ్ అమ్మాలంటూ రాష్ట్ర మంత్రి అచ్చన్నా నాయుడు మాట్లాడుతున్నారని, కూటమి ప్రభుత్వం ఎల్లో బుక్కులో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న ఆరాచకపా లనను మోసాలను దుర్మార్గాలనుఅమలుకు నోచుకోని, సూపర్ సిక్స్ పథకాల గురించి, రాష్ట్రంలో నడుస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ప్రజలకు తెలియజేయాలని, ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని మహిళలకు ప్రజలకు ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత, రైతు భరోసా, తల్లికి వందనం,ఆడబిడ్డనిధి,ఉచితబస్సు,నిరుద్యోగభృతిఇవి ఏవి అమలుపరచకుండా కొత్తగా పి ఫోర్ కార్యక్రమం అంటూ ప్రజలను మభ్య పెడుతూ కార్యక్రమాలు చేపడుతున్నారని, బీసీ శాఖ మంత్రి సవితమ్మ ఎన్నికల సమయంలో బీసీలకు 50 సంవత్సరాలు ఉన్న అందరికి పెన్షన్లు అని, బీసీలకు లేనిపోని హామీలన్నీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు చేసింది శూన్యమని,ఇప్పుడేమో కియా పరిశ్రమలలో కమిషన్ల కోసం వెంపర్లాడుతున్నా రని, రెండు రోజుల క్రితం టిడిపి గుండాలు కియా పరిశ్రమలకు వెళ్లి దౌర్జన్యాలకు పాల్పడ్డారని, గతంలో ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చెప్పిన హామీలే కాకుండా మరెన్నో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్ కే దక్కు తుందని ఆమె తెలిపారు అందువలన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు సక్రమంగా అందాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ని చేసుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె తెలిపారు.నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరిగి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు తెలియజేయాలని ఆమె వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పగడాల వెంకటేష్ టౌన్ కన్వీనర్ మేదర శంకర, పోతుల రామకృష్ణారెడ్డి ఎంపీపీ. ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరాం నాయక్ సర్పంచ్ వాసుదే నాయక్, సర్పంచ్లు అశ్వత్ రెడ్డి, సుశీల వెంకటకృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, పులెరు ఉపసర్పంచ్ శ్రీనివాసులు , ప్రతాప్ సింగ్ , ఎంపీటీసీలు ఓబుల్ రెడ్డి, వెంకట రంగారెడ్డి, నాగే నాయక్, రఘురామిరెడ్డి, గంపల రమణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైసిపి మహిళా అధ్యక్షురాలు కవితమ్మ, సంపత్ కుమార్, రాజేంద్రప్రసాద్ స్వామి, పెద్ద ముత్యాల గిరిధర్ రెడ్డి, కొమ్మూరి సోమశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,కురుబ సత్యనారాయణ, నరసింహులు ,బాబయ్య, అశ్వతప్ప, టెంపో నరసింహులు, భరత నాయక్, అశోక్ నాయక్, రమేష్ నాయక్, బీమా నాయక్, పరమేశ్వర్ రెడ్డి,కేశవరెడ్డి,డి.భాష,ఉత్తమరెడ్డి,వెంకట శివారెడ్డి, భాస్కర్ రెడ్డి మండలంలోని ఏడు పంచాయితీల వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బదిలీ పొందిన ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం

**కుందుర్పి, జూలై 31,మనంన్యూస్:** మండల పరిధిలో ని ఆపిలేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎనిమిది సంవత్సరాలు పని చేసి బదిలీ పొందిన ఉపాధ్యాయులు ఈరప్ప, ఉపేంద్రకు పాఠశాల యాజమాన్యం కమిటీ సభ్యులు, సర్పంచ్ గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా గురువారం సన్మానించడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలను రూపొందించడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని వక్తలు కొనియాడడం జరిగింది. ముఖ్యంగా ఎం.ఈరప్ప పాఠశాల కావలసినటువంటి కంప్యూటర్ ప్రింటర్, విగ్రహాల కళ వేదిక ఏర్పాటు చేయడంలో నిర్విరామంగా కృషి చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ షాహినా అత్తావుల్లా, కర్తనపర్తి రామాంజనేయులు విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ తిమ్మరాజు అనిత ఇతరులు కొనియాడడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఓబుళపతి,తిప్పేస్వామి గ్రామ పెద్దలు పూర్వ విద్యార్థులు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.ఉన్నత పాఠశాల ప్రధనోపాధ్యాయులు తిమ్మప్ప, ప్రాథమిక పాఠశాల ప్రధనోపాధ్యాయులు హనుమంత రాయుడు బొమ్మయ్య పాల్గొన్నారు.



# ఘనంగా మాలల ఆత్మీయ సమ్మేళనం

మాలల భారీ ర్యాలీ - ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్ - మాల మహానాడు రాష్ట్ర శాశ్వత ఉపాధ్యక్షులుగా దాసరి రామ్మూర్తి





**అనంతపురం, కలెక్టరేట్ జులై 31 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలో మాలల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ మాల ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా మాలల ఐక్యత ర్యాలీ జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి మున్సిపల్ కార్యాలయం రోడ్డు మీదుగా సప్తగిరి సర్కిల్ నుండి ఉపాధ్యాయ భవనం వరకు జరిగింది. ఈ ర్యాలీ అనంతరం ఉపాధ్యాయ భవనంలో మాలల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించుకున్నారు.మాల మహానాడు రాష్ట్ర శాశ్వత ఉపాధ్యక్షులుగా దాసరి రామమూర్తి , రాష్ట్ర అధికార ప్రతినిధిగా కె.వి. చలపతి , అనంతపురం జిల్లా అధ్యక్షునిగా జొల్లు ఓబుల రాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి బాలరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా జయలక్ష్మి , జిల్లా ఉపాధ్యక్షుడిగా అరకు ఏసుపాదం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.జిల్లా కమిటీ యువజన అధ్యక్షునిగా బండారు మనోజ్ కుమార్ ని, యూత్ ప్రధాన కార్యదర్శిగా బిల్లా దామోదర్ ని, అర్బన్ టౌన్ అధ్యక్షుడిగా జూటూరు మారుతి ని, ప్రధాన కార్యదర్శిగా బిల్లా అజయ్ కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు యాడికి సురేష్ రవికుమార్ ఇల్లూర్ రమేష్, నలుమూలల నుండి మాల సోదర, సోదరీమణులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రైతులకు ద్రోహం చేస్తున్న కూటమి ప్రభుత్వం

- క్రాప్ ఇన్సూరెన్స్ డబ్బులు ప్రభుత్వమే చెల్లించాలి
- తీవ్ర వర్షాభావంతో రాయలసీమ రైతుల విల విల
- గుత్తి వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లాఅధ్యక్షుడు వైరాజశేఖర్‌రెడ్డి



**గుత్తి రూరల్ జులై 31 (మనంన్యూస్)** : రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ డబ్బులు ప్రభుత్వమే చెల్లించాలని వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో తొండపాడులో నిర్వహించిన సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం లో అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతుల కోసం ఏటా ఇన్సూరెన్స్ ప్రభుత్వమే ప్రతి పంటకు ప్రతి ఎకరాకు ముందుగానే చెల్లించేది పంట నష్టపరిహారం కూడా వెంటనే వచ్చేది కానీ ప్రస్తుత ప్రభుత్వం ఇన్సూరెన్స్ కట్టక పోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.కనుక ఇప్పటికైనా ప్రభుత్వం కట్టాలి గత వారం రోజులుగా సర్వర్లు పనిచేయక రైతులు తీవ్ర అవస్థ పడుతున్నారు.కనుక ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఇన్సూరెన్స్ కట్టే గడువు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటివరకు రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అన్నదాత సుఖీభవ కూడా ఇప్పటివరకు ఒక్క రూపాయి ఇవ్వలేదు.రాయలసీమలో ఇప్పటికీ సరైన వర్షాలులేక పంటలే వెయ్యలేదు కనుక ప్రభుత్వం ఎకరాలు పెట్టుబడి కింద పదివేలు ఇచ్చి నందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బ్రహ్మానంద రెడ్డి సుబ్బు ఆచారి జ్ఞానేశ్వర్ రెడ్డి వెంకటేశ్వర్లు రాజ గోపాల్ వెంకటస్వామి హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

మండల తెదేపా కన్వీనర్ రాజశేఖర్



**నల్లచెరువు జులై 31 మనం న్యూస్** : మండల కేంద్రంలోని బసవన్న కట్ట వద్ద నేడు ఉదయం 9గంటలకు నిర్వహించు సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల తెదేపా కన్వీనర్ రాజశేఖర్ గురువారం పిలుపు నిచ్చారు.మండల వ్యాప్తంగా నూతనంగా మంజూరైన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి కదిరి శాసనసభ్యులు కందికుంటవెంకటప్రసాద్‌ముఖ్యఅతిథిగాహాజరవుతారనితెలిపారు.కావున మండలంలోనితెలుగుదేశంపార్టీనాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మున్సిపల్ ఉద్యోగుల కోసం ఉచిత వైద్య శిబిరం

**గుత్తి రూరల్ జులై 31 (మనంన్యూస్)** : గుత్తి మున్సిపాలిటీ పరిధిలో ఉద్యోగులు, కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యుల కోసం గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కమిషనర్ జబ్బార్ మియా, చైర్మన్ వన్నూర్ భీ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. కర్నూలు నుండి వచ్చిన ఒమిని ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో రక్తపోటు, చక్కెర, గుండె పరీక్షలు, హృదయ స్పందన పరీక్షలు నిర్వహించబడ్డాయి.ఈ శిబిరంలో వైద్యులు ఇందు ప్రకాష్ రెడ్డి, సంతోష్ నాయక్, జ్యోతి, సింధు, పృథ్వీ, మహేష్ తదితరులు సేవలందించారు. పరీక్షల తరువాత అవసరమైన మందులు, సూచనలు అందించబడ్డాయి.కార్యక్రమంలో మేనేజర్ రాంబాబు, హేమచంద్ర, సతీష్, పరిశుభ్రత విభాగాధికారి మహబూబ్ బాషా, పట్టణ ప్రణాళిక విభాగ పర్యవేక్షకుడు మారుతి ప్రసాద్, సర్వేక్షకుడు దినేష్ రెడ్డి, మహిళా సిబ్బంది, నిర్మాణ, పరిశుభ్రత విభాగాల కార్మికులు పాల్గొన్నారు. మున్సిపల్ విభాగ అధ్యక్షుడు షఫీ కార్యాచరణలో చురుగ్గా పాల్గొన్నాడు.



# రైతుల కష్టాలు పట్టించుకోని కూటమి ప్రభుత్వం..

రైతులతో కలసి ప్రభుత్వం పై పోరాటం చేస్తాం..వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, జూలై 31**
**మనం న్యూస్ ప్రతినిధి :**



గత ఏడాది మారిగానే ఈ ఏడాది కూడా ఉమ్మడి అనంతపురం జిల్లా కరువు కోరల్లో చిక్కుకుందని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం తన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశం లోరైతాంగంపై వరుణుడి కటాక్షం లేదు,పాలకుల కరుణ లేదన్నారు.వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు.ఖరీఫ్ ప్రారంభంలో అరకొరగా వర్షాలు కురిస్తే వేరుశనగ, పత్తి, ఆముదం, కందులు సాగు చేశారు. ఇప్పుడు ఆ పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 15 లక్షల ఎకరాలు ఉందన్నారు. కానీ ఈ ఏడాది కార్తెలు అయిపోయినా ఇప్పటి వరకు కేవలం 3.94 లక్షల ఎకరాల్లోనే వివిధ పంటలు సాగు చేశారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాధారణంగా వేరుశనగ 8 లక్షల ఎకరాలకు పైగా సాగు చేసేవారని,కానీ నేడు 1.63 లక్షల ఎకరాల్లోనే విత్తనం సాగు చేశారన్నారు.ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగు విషయంలో ఆలోచన చేసే పరిస్థితి లేదన్నారు.రైతాంగం, వర్షాభావ పరిస్థితులు, కరువు పరిస్థితులపై జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆలోచన చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు.. వ్యవసాయ అధికారుల నుంచి కలెక్టర్ వరకు కరువు పరిస్థితుల నుంచి ఎలా బయటపడాలో ప్రణాళిక రూపొందించు కోలేదన్నారు. ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ లేదన్నారు.చంద్రబాబు వస్తూ వస్తూ వెంబడే కరువు తీసుకొస్తారని, కరువు%-%చంద్రబాబు కవలపిల్లలన్నారు.. ఆనాడు అపరభగీరథుడు పైనుంచి గంగను తీసుకొచ్చినట్లు చంద్రబాబు ఎప్పుడొచ్చినా కరువు తీసుకొస్తాడని రాయలసీమలో అంటుంటారన్నారు.. గత ఏడాది, ఈ ఏడాది పరిస్థితులు చూస్తే అలాగే ఉందన్నారు. తుంగభద్ర డ్యాంలో నీరు పుష్కలంగా ఉన్నాయని, అవి సముద్రం పాలవుతున్నా ప్రణాళిక లేక పనులు సకాలంలో పూర్తి చేయక పోవడంతో రైతులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు.వైఎస్ జగన్ హయాంలో ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించేదన్నారు.. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రైతులే ప్రీమియం చెల్లించాలని నిబంధన పెట్టారన్నారు.. బీమా ప్రీమియం చెల్లింపు గడువు ముగిసినా చాలా మంది రైతులు కట్టలేదన్నారు. వైఎస్ జగన్ హయాంలో పీఎం కిసాన్‌తో కలిపి రైతు భరోసా కింద ఏటా రూ.13500 పెట్టుబడి సాయంఅందజేశామన్నారు.గతఎన్నికల సమయంలో కేంద్రంతో సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు.. తీరా అధికారంలోకి వచ్చాక కేంద్రంతో కలిపి ఇస్తామన్నారని, అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది రైతుకు ఎగనామం పెట్టారన్నారు.. ఈ ఏడాది కేంద్రంతో ముడిపెడుతున్నారని,వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఐదేళ్ల పాటు రాష్ట్రంలో దాదాపు 53 లక్షల 58 వేల మంది రైతులకు రైతు భరోసా అందజేయడం జరిగిందన్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు 5 లక్షల 74 వేల మందికి రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందజేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎప్పుడిస్తారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఎంత మందికి ఇస్తారో తెలియదన్నారు.. రైతులు ఈ%-%కేవైసీ, ఎన్‌పీసీఐ లింక్ కష్టాలు పడుతున్నా అధికార యంత్రాంగానికి ఏ మాత్రం పట్టడం లేదన్నారు.. హెచ్ఎల్‌సీ కింద అక్కడక్కడా నాట్లు వేద్దామనుకుంటే ఎరువుల కొరత వేధిస్తోందన్నారు. రెండు నెలల క్రితమే మీడియా సమావేశంలో ఎరువుల ప్రస్తావన తెచ్చామని, కానీ ప్రభుత్వంలో స్పందన లేదన్నారు.నేడు రైతాంగం బ్లాక్‌లో ఎరువులు కొంటున్న పరిస్థితి ఉందన్నారు. అక్కరకు లేని ఫర్టిలైజర్స్ కొంటేనే ఎరువులు ఇస్తామంటున్న పరిస్థితి నెలకొందన్నారు. అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై రైతాంగాన్ని ముంచుతున్నారని అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. ఓ వైపు భూగర్భ జలాలు అడుగంటి బోర్లన్నీ ఎండిపోతున్నాయన్నారు. రిగ్గులు రేట్లు కూడా పెంచేశారన్నారు. జిల్లాలో ఉద్యాన పంటల పరిస్థితి కూడా దారుణంగానే ఉందన్నారు..ఇప్పటికైనా మంత్రులు, ప్రజాప్రతినిధులు వ్యవసాయంపై సమీక్ష చేయాలన్నారు.గత ఏడాది ఖరీఫ్, రబీలో ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదన్నారు. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి తెస్తారా?ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డ్ సమావేశం ఇంకా నిర్వహించలేదన్నారు. నీరు ఉన్నా తెచ్చుకోలేని పరిస్థితి నెలకొందన్నారు.రైతులు, ప్రజాసమస్యలపై మాట్లాడితే దూషించడానికే ప్రజాప్రతినిధులు పరిమితం అవుతున్నారన్నారు. ఇలాంటి దారుణ పరిస్థితి ఎన్నడూ చూడలేదన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రకటనలకే పరిమితం అవుతున్నారన్నారు.. రైతాంగాన్ని ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.సంక్షేమ పథకాల్లో ఎలా కోతలు పెట్టాలా? అనే ఆలోచనలోనే ప్రభుత్వం ఉందని,తల్లికివందనంకూడాఅలాగే చేశారన్నారు.. ఇప్పుడు అన్నదాత సుఖీభవలో కూడా కొర్రీలు పెట్టి రైతుల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించడం లేదన్నారు.. రైతు భరోసా కేంద్రాలు ఉన్నా అక్కడ సిబ్బందిని వాడుకోని పరిస్థితి ఉందన్నారు.వైఎస్ జగన్ అందించిన సంక్షేమ పథకాల కారణంగా జిల్లాలో వలసలు తగ్గిపోయాయన్నారు.. కానీ నేడు తిరిగి వలసలు ప్రారంభం అయ్యే పరిస్థితులు నెలకొన్నాయన్నారు.ప్రభుత్వం స్పందించకుంటే తమతో కలసి వచ్చే పార్టీలు, రైతులతో కలసి ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధంగా ఉన్నామనిఅనంతవెంకటరామిరెడ్డి హెచ్చరించారు.

## ఘనంగా తహసీల్దార్ పదవి విరమణ సన్మాన మహోత్సవము

ముఖ్య అతిథులుగా ఆర్డిఓ వసంత బాబు, ఎ ఒ చంద్రశేఖర్



**కుందుర్పి, జూలై 31,మనం న్యూస్ :** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్ పి శ్రీనివాసులు పదవి విరమణ సన్మాన కార్యక్రమం గురువారం తమ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్పీ శ్రీనివాసులు మొదట ప్రభుత్వ ఉద్యోగరీత్యా టైపిస్ట్‌గా రెవిన్యూ శాఖ లో ప్రారంభించి, పదోన్నతి రీత్యా వివిధ హోదాల్లో పని చేస్తూ తహసిల్దారుగా పదోన్నతి పొంది, వజ్రకరూరు, బొమ్మనహల్, సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా అన్నమయ్య జిల్లా లో పనిచేసి, చివరగా జూలై 8,2024వ సంవత్సరం కుందుర్పి తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. ఒక సంవత్సరం పాటు కుందుర్పి తహసిల్దారుగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. రెవిన్యూ శాఖలో ఉద్యోగరీత్య 36 సంవత్సరాల సుదీర్ఘకాలం, దిగ్విజయంగా పూర్తి చేశారు. వృత్తిరీత్యా మృదుస్వభావి, నిగర్వి, ఎన్ని రాజకీయ ఒత్తుడులు, ఉన్నప్పటికీ ఎల్లవేళలా పేద రైతులకు శాఖాపరమైన సేవలు ఆలోచనలు ఉన్న వ్యక్తిని, ఎక్కడ కూడా అవినీతికి తావు లేకుండా, నిష్పక్షవాతంగా పనిచేశారని కుటుంబ సభ్యులు తెలియజేశారు. అదేవిధంగా గురువారం రోజె ఆపిలేపల్లి విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ తిమ్మప్ప పదవి విరమణ సన్మాన మహోత్సవం సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రహ్మసముద్రం తహసిల్దార్ వాణి శ్రీ,శెట్టూరు తహసీల్దార్ ఈశ్వరమ్మ, కంబదూర్ తహసీల్దార్ బాలకిషన్, బొమ్మన హాల్, తహసీల్దార్, డిప్యూటీ తహసిల్దార్ తిప్పే స్వామి, సిఎస్‌డిటి రాజశేఖర్,మండల విద్యాశాఖ అధికారులు తిప్పేస్వామి, ఓబుళపతి, ఎంపీడీవో లక్ష్మి శంకర్, వీఆర్వోలు,అజిత్, అశోక్, శ్రీనివాసులు, ఇంద్రజ, జీవిత, నరసింహామూర్తి, నాగరాజు, సి ఒ హనుమంతరాయుడు, ఎంపీపీ కమల నాగరాజ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఒబయ, స్థానిక సర్పంచ్ మారుతేశ్వరి రామమూర్తి, జంబగుంపుల సర్పంచ్ గంగాధర్,నాయకులు విజయకుమార్, హత్తావుల్లా, వీఆర్ఏలు, రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సస్యరక్షణతోనే... అధిక దిగుబడులు


మండల వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి

**ఆమడగూరు , జూలై 31 మనంన్యూస్ :** సముగ్ర సస్యరక్షణతోనే అధిక దిగుబడులు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి వెంకట రామాచారి గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాలయంలో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వెంకటరమణచారి మాట్లాడుతూ వేరుశనగ పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతుల తో పాటు సమగ్ర సస్యరక్షణ పద్ధతులతో పాటు పచ్చిరొట్ట ఎరువులు, నేలల ఆరోగ్యం కాపాడుకోవడం, భూసార పరీక్షలు చేయించుకోవడం,రసాయన ఎరువుల వాడకం తగ్గించుకోవడం, మల్చింగ్ విధానం పాటించడం.జీవన ఎరువులు వినియోగించి 10 శాతం ఎరువులను ఆదా చేయవచ్చున్నారు జీవన ఎరువులు వాడటం



గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలోమండలవ్యవసాయఅధికారి వెంకటరమణచారి, రైతుసేవా కేంద్రం సిబ్బంది, ఏపీ సీ ఎన్ ఎఫ్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

# పదవీ విరమణ పొందిన విద్యుత్ లైన్ మెన్‌కు ఘనంగా సన్మానం



**పుట్టపర్తి జూలై 31 మనం న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లాలో విద్యుత్ శాఖ లైన్ మెన్‌గా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన యాసిన్ వలిని విద్యుత్ శాఖ అధికారులు స్నేహితులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డి ఈ శివరాం మాట్లాడుతూ సుదీర్ఘకాలం విద్యుత్ శాఖకు అందించిన సేవలు చాలా గొప్పవని,ఉద్యోగ నిర్వహణలో ప్రజలకు అందించే సేవలే ప్రతి ఉద్యోగికి గుర్తింపు తెస్తాయని తెలిపారు.పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఈ శివరాం, టౌన్ ఏఈ సాయినాథ్ గౌడ్, స్నేహితులు వెంగళమ్మ చెరువు హనుమంత్ రెడ్డి, యూనియన్ లీడర్లు గోపాల్ నాయక్,చాంద్ బాషా, విద్యుత్ సిబ్బంది,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ .. జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ఆమడగూరు బిజెపి నాయకులు



**ఆమడగూరు , జూలై 31 మనంన్యూస్ :** భారతీయ జనతా పార్టీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలో జరిగిన బిజెపి శోభాయాత్ర, జిల్లాస్థాయి సమావేశానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ , ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ను ఆమడగూరు మండలం నుంచి బిజెపి మండల అధ్యక్షులు వేమ నారాయణ ఆధ్వర్యంలో మర్యాదపూర్వ కలిశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు వేమ నారాయణ మాట్లాడుతూ బిజెపి శోభాయాత్ర భక్తికి క్రమశిక్షణకు ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్యాత్మిక భావాలకు, సామూహిక క్రమశిక్షణకు భారతీయ జనతా పార్టీ ప్రతీకగా నిలిచిందన్నారు. భాజపా రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకుల సహకారంతో భారతీయ జనతా పార్టీని ఆమడగూరు మండలంలో బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు పంపిణీ

**ఆమడగురు , జూలై 31 మనం న్యూస్ :** మండల పరిధిలోని గాజుల కుల సమీపంలో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమానికి గురువారం గోపీనాథ్ (పీ ఈ టీ) గారాల పట్టిక కుమార్తె నైషిత పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తొలిత కేక్ కట్ చేసి వృద్ధుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా జన్మదిన వేడుకలను నిర్వహించి, అనంతరం శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమానికి 5000 రూపాయలువిలువచేసేనిత్యవసర సరుకులు వృద్ధుల సంక్షేమానికి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు వరుణ్ జ్యోతి మాట్లాడుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న నిషిత కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి కుటుంబం ఎప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలనివృద్ధులు తరపున, శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. గోపీనాథ్ కుటుంబ సభ్యులు, వృద్ధులు,పాల్గొన్నారు.



# రసాయనాల ప్రభావంతో పెరుగుతున్న క్యాన్సర్లు..

– డాక్టర్‌మంగిశెట్టి యశోవర్ధన్ – నేడు అంతర్జాతీయ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం



**అనంతపురం జూలై 31 మనంన్యూస్‌ప్రతినిధి :** రసాయనాల ప్రభావంతో క్యాన్సర్ వ్యాధి విస్తరిస్తోందని అనంతపురం కిమ్స్ సవీర హాస్పిటల్ పల్మోనాలజిస్ట్ డాక్టర్. మంగిశెట్టి యశోవర్ధన్ అన్నారు.ప్రతి ఏటా ఆగస్టు 1న అంతర్జాతీయ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇది ఊపిరితిత్తుల సమస్య మాత్రమే కాదని, మనుషుల ప్రాణాలు, కుటుంబాలు, భవిష్యత్ సమస్యయని అన్నారు. "యునైటెడ్ బై యూనిక్". ప్రతి రోగి ప్రయాణం ప్రత్యేకమైనదే అయినా, తామంతా ఆశతో, సహాయంతో, చర్యతో ఏకమై ఉన్నామన్న భావనను గుర్తు చేస్తుందన్నారు.ఊపిరితిత్తుల క్యాన్సర్ అనేది పెద్ద నగరాల్లో మాత్రమే ఉన్న సమస్య కాదని మనం అర్థం చేసుకోవాలి. ఇక్కడ మన ప్రాంతంలో కూడా కేసులు పెరుగుతున్నాయి. పంట మందుల వాసనలకు గురైన రైతులు, దుమ్ము మరియు ఆస్బెస్టాస్ పట్ల బాధితులైన కార్మికులు, అలాగే ఇంట్లో కట్టెలు పెట్టి వంట చేస్తున్న మహిళలు కూడా ప్రమాదంలో ఉన్నారు. ఇది పొగతాగేవారికే వస్తుందనేది అపోహ మాత్రమే..కొన్ని అపోహలను తుడిచేయాలి. ఊపిరి తిత్తుల క్యాన్సర్ పొగతాగేవారికే వస్తుంది.కాలుష్యం, పాసివ్ స్మోక్, కెమికల్స్ వంటి వాటికి గురైన నాన్-స్మోకర్స్‌కు కూడా రావచ్చు. క్యాన్సర్ అంటే మరణమే!ప్రారంభంలో గుర్తిస్తే చికిత్స చేయగలిగే వ్యాధి. ఈ రోజుల్లో ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ డ్రగ్స్ వంటివి జీవించడానికి కొత్త అవకాశాలు ఇస్తున్నాయి.ఊపిరితిత్తుల క్యాన్సర్ తేలికగా లక్షణాలు చూపిస్తుంది.చాలా సందర్భాల్లో మౌనంగా ఉంటుంది. నిత్యమైన దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, బరువు తగ్గడం వంటివి ఎప్పటికీ అలక్ష్యం చేయకూడదు. అనంతపురంలో కూడా ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయి. సిటి స్కాన్లు, బ్రోంకోస్కోపీ,ఈబస్,బయాప్సీవంటివి మరింత ఖచ్చితంగా దయాగ్నోసిస్ చేసేలా సహాయపడుతున్నాయి. చికిత్సలు ఇప్పుడు జన్యు పరమైన సమాచారం ఆధారంగా వ్యక్తిగతంగా ఇవ్వబడుతున్నాయి. నిరోధమే రక్షణ పొగ తాగే అన్ని రూపాలనూ (సిగరెట్లు,బీడీలు,హుక్కా పానపోగు) మానేయాలి. కెమికల్స్,దుమ్ము,పాసివ్‌స్మోక్‌నుంచి కాపాడుకోవాలి.ఇంటి వాతావరణాన్ని మెరుగుపరచుకొని శుభ్రమైన వంట ఇంధనాలు వాడాలి.40 ఏళ్ళ వయసు పైబడి, ప్రమాద కారకాలు ఉన్నట్లయితే స్క్రీనింగ్ చేయించు కోవాలి.యునైటెడ్ బై యూనిక్ – ఓ బలమైన సందేశం.ప్రతి ఒక్కరి పోరాటం భిన్నమైనదే,వారిజీవనశైలి, వారికున్న ప్రమాదాలు, శరీర ప్రతిస్పందన,అవగాహన, సమయానికి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

## టీ స్టాల్ ఓనర్లుతో మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా సమావేశం



**గుత్తి రూరల్ జూలై 31 (మనంన్యూస్):** గుత్తి పట్టణం నందు ప్లాస్టిక్ నిషేధం అమలులో భాగంగా మునిసిపల్ కమిషనర్ బి.జబ్బార్ మియా గురువారం మున్సిపల్ కార్యాలయం నందు పట్టణంలోని టీ స్టాల్ ఓనర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ టీ స్టాల్స్ యందు పేపర్ కప్స్ వాడకుండా స్టీల్ గ్లాసులు, గాజు గ్లాస్ మాత్రమే వాడమని తెలియజేశారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా అన్ని టీ స్టాల్స్ యజమానులు తమ స్టాల్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుని ఆరోగ్య సూత్రాలుపాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా, హెల్త్ అసిస్టెంట్ నెట్టికళ్ళు, శానిటరీ సెక్రటరీలు, టీ స్టాల్ ఓనర్స్, మరియు మునిసిపల్ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## కుందుర్పి నూతన తహసీల్దార్‌గా ఓబులేసు

**కుందుర్పి, జూలై 31,మనంన్యూస్ :** మండల తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న తహసీల్దార్ ఎస్ పి. శ్రీనివాసులు గురువారం పదవి విరమణ పొందారు. అతని స్థానంలో నూతన తహసీల్దార్‌గా ఓబులేసు బాధ్యతలు చేపట్టారు. నూతన తహసీల్దార్ కు డిప్యూటీ తహసీల్దార్ తిప్పేస్వామి, సి ఎస్ డి టి రాజశేఖర్, వీఆర్వోలు నాగరాజు, అజిత్, అశోక్, శ్రీనివాసులు ఘనంగా స్వాగతంపలికారు. ఈకార్యాలయంలోనూతన తహసీల్దార్ మాట్లాడుతూ ఇక్కడ విధి నిర్వహణలో ఎలాంటి అవినీతికి పాల్పడకుండా రైతుల, ప్రజల సమస్యలనుగుర్తించివాటిపరిష్కారానికిసాయశక్తులపనిచేస్తానని తెలియజేశారు.



# ఇచ్చిన మాట ప్రకారం మరో హామీ నెరవేరుస్తున్నారు



- ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పథకం అమలుపై అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం
- సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన రాష్ట్రానికి ఎంతో మేలు చేయనుంది
- ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబే ఒక బ్రాండ్ అన్న దగ్గుపాటి

**అనంతపురం, జూలై 31 మనం న్యూస్ ప్రతినిధి :** తమ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మరో కీలకమైన హామీని నెరవేర్చబోతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆగస్టు 2 నుంచి అమలు చేస్తుండటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రైతుల కష్టాలు ఏంటో తెలుసన్నారు. ఇప్పటికే వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఎన్నో రకాల కార్యక్రమాలు చేపట్టారన్నారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన వాటిని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు చెల్లించారన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా దాదాపు 46 లక్షల మంది రైతులకు సంవత్సరానికి రు. 20వేలకు గాను మొదటి విడతగా వారి బ్యాంకు ఖాతాలలో రు. 7 వేల చొప్పున నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ నడుస్తున్న నేపథ్యంలో రైతులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నందుకు సీఎం చంద్రబాబు,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు.

సింగపూర్ పర్యటన విజయవంతం పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం : బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌లో భాగంగా రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతం పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. జులై 26న సింగపూర్‌కు సీఎం చంద్రబాబుతో పాటు రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణలతో పాటు పలువురు ఉన్నతాధికారులు వెళ్లడం జరిగిందన్నారు. సింగపూర్ దేశాధ్యక్షుడితో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారన్నారుఅలాగే పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో ఆయన ప్రతినిధి బృందం వరుసగా సమావేశాలు నిర్వహించి ఏపీని ప్రమోట్ చేశారని అన్నారు. ఆ క్రమంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను వారికి సీఎం చంద్రబాబు ఉదాహరణగా వివరించడం జరిగిందన్నారు. పెట్టుబడిదారులను ఆకర్షించారన్నారు. ఈ పర్యటన వలన ఏపీలో ఉన్న వనరుల గురించి సింగపూర్ ప్రతినిధులకు అర్థమయ్యేలా చేసిందన్నారు. కచ్చితంగా ఇక్కడ పెట్టుబడులు పెడితే ప్రభుత్వ సహకారం ఎలా ఉంటుందన్నది కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారన్నారు. ఈ పర్యటన నేపథ్యంలో ఏపీకి భారీగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీకి ఒక బ్రాండ్ అని..మంత్రినారాలోకేష్‌కూడా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో విశేషంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## మృతునికీ నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**ఓడిచెరువు, జులై 31,మనంన్యూస్:** ఓడి చెరువు మండలం డబురు వారిపల్లి లో మృతి చెందిన ఎద్దుల దామోదర్ రెడ్డి భౌతికాయానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. దామోదర్ రెడ్డి మృతి చెందారనే విషయాన్ని టిడిపి కార్యకర్తల సమాచారం మేరకు తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆ గ్రామానికి విచ్చేసి మృతుడు దామోదర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. దామోదర్ రెడ్డి మృతి అత్యంత బాధాకరమని ఆ కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ పెద్దదిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని దేవుణ్ణి కోరుకున్నారు.

## పుట్టపర్తి అభివృద్ధికి జాయ్ లుక్కాస్ జ్యువెలరీ కంపెనీ సహకారం అభినందనీయం

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి జులై 31 మనంన్యూస్ :** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆశీస్సులతో పుట్టపర్తి అభివృద్ధికి తగిన ఆర్థిక సహాయాన్ని అందించిన జాయ్ లూకాస్ కంపెనీ ప్రతినిధులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డిలో ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 100వ జయంతోత్సవాల సందర్భంగా పుట్టపర్తి అభివృద్ధికి మేము సైతం అంటూ జాయ్ లుక్కాస్ కంపెనీ ముందుకు వచ్చి కోటి 20 లక్షలతో పుడా అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావడం ఎంతో అభినందించినదగ్గ విషయమని వారు ప్రత్యేకంగా ఆ సంస్థ ప్రతినిధులను కొనియాడారు . పుట్టపర్తిలో చిల్డ్రన్స్ పార్కు, పార్కు అభివృద్ధికి ప్రభుత్వం తరపున కంపెనీ ప్రతినిధులకు అంగీకార పత్రాన్ని జిల్లా కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా ఎమ్మెల్యే పల్లి సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కంపెనీ ప్రతినిధులకు అందజేశారు.

## రైతులు మూడేళ్ల గా ఇబ్బంది పడుతున్న రోడ్డుకు మంత్రి సవితమ్మ చోరవతో మహర్ధశ

**గోరంట్ల జులై 31 మనంన్యూస్ :** గోరంట్ల మండలం గంగంపల్లి పంచాయితీ పరిధిలోని డి.గంగంపల్లి గ్రామం లోని వంద మంది రైతులకు సంబందించి పొలాలకు వెళ్ళుటకు రహదారి లేక గత మూడు సంవత్సరాలు గా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని రైతుల పొలాలకు వెళ్ళుటకు రహదారి కోసమని స్వయానా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ చొరవ తో ఓ కొలిక్కి రావడం తో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాలతో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, చెన్నూపాటి లక్ష్మినారాయణ, గోరంట్ల సీఐ బోయ శేఖర్ చొరవ తో మరియు మండల తహసీల్దార్ మారుతీ ప్రసాద్ సమక్షంలో సర్వేయర్ తాతయ్య మరియు వారి సిబ్బంది తో కలసి రైతుల పొలాలకు వేళ్ళుటకు రహదారి కోసం ముకుమ్మడి సర్వే నిర్వహించి రహదారిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో రాజేంద్ర, నరేంద్ర, సక్రునాయక్, శెంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన సిపిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ



**కూడేరు జూలై 31 (మనంన్యూస్):** కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నందు గురువారం రోజున ఉపాధ్యాయులు వెంకట శివయ్య చారి పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పదవి విరమణ కార్యక్రమానికి సిపిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం సిపిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ వెంకట శివయ్య చారి సెకండ్ గ్రేట్ టీచరుగా 20 సంవత్సరాలు, ప్రాథమిక పాఠశాలలో 9 సంవత్సరాలు దాదాపుగా 30 సంవత్సరాలగా సుదీర్ఘంగా ప్రాథమిక స్థాయిలో విద్యార్థి విద్యార్థినీలకు ఉత్తమ విద్య బోధన అందించి కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రావడం జరిగింది. ఉపాధ్యాయులుగా పదవి కాలం పూర్తి కావడంతో పదవి విరమణ కార్యక్రమానికి వెంకట శివయ్య చారి ఆహ్వానం మేరకు సన్మాన కార్యక్రమానికి రావడం జరిగింది. అధ్యాపకులు వెంకట శివయ్య చారి నాకు చిన్ననాటి నుండి చాలా స్నేహితుడిని ఆయన విద్యార్థి దశ నుండి ఉత్తమ విద్య నైపుణ్యత విలువల కలవాడని పదవి విరమణ సందర్భంగా ఆయన ప్రశాంతతను కోరుతూ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని సిబిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ ఆకాంక్షించారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ పనిచేస్తు పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు వెంకట శివయ్య చారి కి శాలవా ను కప్పి అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు సిపిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణా ను మర్యాదపూర్వకంగా కలిసి క పాఠశాలలోని కొరతగా ఉన్నటువంటి సమస్యలను సిపిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణా దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలలోని విద్యార్థి విద్యార్థినీలకు సైన్స్ ల్యాబ్ ను మరియు భోజనం డైనింగ్ హాలును పాఠశాలలోని టాయిలెట్లను ఏర్పాటు చేయాలని సిపిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ కు విన్నవించగా పాఠశాలలో సమస్యలను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్తానని సిపిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ అన్నారు. అనంతరం ఈ పదవి విరమణ కార్యక్రమంలో సభా వేదికపై విద్య బోధన గీతాలతో సాంస్కృతిక కళా నృత్యాలతో పదవి విరమణ గీతాలను అలరించిన చిన్నారులకు ఎంపీడీవో కులాయి స్వామి, విద్యాధికారి మహమ్మద్ గౌస్ చేతులమీదుగా విద్యార్థినిలకు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. అనంతరంసభఅధ్యక్షురాలుహైస్కూల్హెడ్మాస్టర్ శ్రీదేవి మాట్లాడుతూ విద్యాబోధనలో మంచి నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులుగా గుర్తింపు కలవాడని ఆయన విద్యకు సంబంధించిన అన్ని విభాగాల్లో స్టేట్ బడి మెంబర్గా మరియు రిసోర్స్ పర్సన్ గా మరియు అన్ని వృత్తులలో నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులుగా పనిచేశారని అదే మారుగా జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు రెండు సంవత్సరాల పాటు విద్యార్థి, విద్యార్థినులకు ఉత్తమ విద్య బోధనను అందించడం జరిగిందని పాఠశాల నందు అధ్యాపకులు వెంకట శివయ్య చారి మంచి సేవా భావం కలవాడని మంచి వినయశీలుడుగా విద్యలో మంచి నైపుణ్యం కలవడం ఆమె అన్నారు. ఉపాధ్యాయుడిగా పదవి విరమణ అనేది కొంచెం బాధగా అనిపించినా పదవి విరమణ కావడం సర్వసాధారణమైన అని ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి పదవి విరమణ అనేది ఉంటుందని ఆమె అన్నారు. అలాగే వెంకట శివయ్యపదవివిరమణసందర్భంగాపాఠశాలహెడ్మాస్టర్ శ్రీదేవి, ఉపాధ్యాయులు,టీచర్లు విద్యార్థి విద్యార్థినీలు పదవి విరమణ వీడ్కోలను తెలియజేశారు.

## అందరూ కలిసిమెలిసి ఉండాలి...సమానంగా స్వేచ్ఛగా జీవించాలి



**పుట్టపర్తి జూలై 31 మనం న్యూస్ :** ప్రతి వ్యక్తి సమాజంలో స్వేచ్ఛగా సమానత్వంతో జీవించే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందని, అందరూ కలిసిమెలిసి ఉండాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి. రత్న సూచించారు. గురువారం సాయంత్రం కదిరి మండలంలోని కాలసముద్రం జిల్లా పరిషత్ పాఠశాలలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశంలో రకరకాల విభిన్నమైన పరిస్థితులు, సంస్కృతులు ఉన్నాయని, అందరూ సమానత్వంగా జీవించే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందన్నారు.ప్రజల మధ్య అసమానతలు తొలగిపోయినప్పుడే సామాజిక వివక్ష తొలగిపోతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వపరంగా ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు ఉన్నా యి అందుకు సమానంగా స్వేచ్ఛగా జీవించడానికి ప్రభుత్వం కల్పించిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. నిరక్షరాస్యత, పేదరికంతో వెనుకబడిన ప్రజల కు పౌర హక్కుల పరిరక్షణ గురించి అవగాహన కల్పించాలన్నారు. సమానత్వ హక్కు, స్వేచ్ఛ హక్కు పీడన నిరోధక హక్కు, విద్యాసంస్కృతిక హక్కులను కాపాడుకోవాలంటే పౌరులు భారత రాజ్యాంగంలోనిముఖ్యమైన అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నేటి సమాజంలో రకరకాల నేరాలుజరుగుతున్నాయనివాటినిఎలా ఎదుర్కోవాలో వాటి పట్ల మహిళలు చిన్నారులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఎస్పీ సూచించారు. చిన్న వయసులో పిల్లలు సెల్ ఫోన్ వాడడం వల్ల ఎన్నో అనార్థాలకు దారి తీస్తాయన్నారు గ్రామంలో అందరూ కలిసిమెలిసి జీవించాలని కాలసముద్రం గ్రామంలో ఎవరు ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ఉండాలని ఎస్పీ సూచించారు. అంతేగాక తల్లిదండ్రులు తమ పిల్లల నడవడిక ప్రవర్తన పై దృష్టి పెట్టాలన్నారు. పౌరులకు ఎలాంటి సమస్యలు ఉన్నా, అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులుపోలీసులకు సహకరించాలని కోరారు. భారత దేశంలో పౌర హక్కుల

- ప్రతి ఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలి
- హక్కులకు భంగం కలిగితే చట్టం ద్వారా న్యాయం చేసుకోవాలి
- కాలసముద్రం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ సభలో పాల్గొన్న జిల్లా ఎస్పీ వి.రత్న

పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూకృషిచేయాల్సిన అవసరం ఉంద న్నారు.ఈ సందర్భంగా గ్రామస్తుల అందరి చేత డిఎస్పి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో , డీఎస్పీ శివన్నారాయణ స్వామి, సిఐలు నిరంజన్ రెడ్డి, నాగేంద్ర, ఎస్ఐలు ఉపాధ్యాయులు , గ్రామస్తులు ,మహిళలు విద్యార్థినిలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# 17వ సాధారణ సర్వ సభ్య సమావేశం

కూడేరు ఎంపీడీవో కుల్లాయ స్వామి

**కూడేరు జూలై 31 (మనం న్యూస్):** కూడేరు మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో 02వ తేదీ శనివారము ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ అద్యక్షులు ఆదేశముల మేరకు కూడేరు మండల ప్రజా పరిషత్ 17 వ సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు కూడేరు ఎంపీడీవో కుల్లయ్య స్వామి తెలిపారు.. కావున కూడేరు మండల యం.పి.టి.సి. సభ్యులు, జడ్.పి.టి.సి. సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు సర్పంచులు అందరు సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరారు.మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు మరియు గ్రామ పంచాయతి కార్యదర్శులు అందరు తప్పనిసరిగా ఈ సమావేశమునకు హాజరు కావలయును, రెండవ శ్రేణి అధికారులు సమావేశమునకు ఎట్టి పరిస్థితులలో పంపరాదు. ఏవైన అనివార్యకారణములు వుండి సమావేశమునకు హాజరు కాని పక్షములో రెండు రోజులు ముందుగా అధ్యక్షులు, మండల ప్రజా పరిషత్, కూడేరు మరియు వారి శాఖాధిపతి అనుమతి తీసుకొనవలెనుఅని తెలిపారు. మండలస్థాయి అధికారులు వారి వారి శాఖలకు సంభందించిన ప్రగతి నివేదికలను 5 రోజులలో ఈ కార్యాలయమునకు సమర్పించవలెనని కోరారు.ముందస్తు అనుమతి లేకుండా సర్వ సభ్య సమావేశమునకు గైర్హాజరయిన అధికారులపై తగు చర్య నిమిత్తము సంబంధిత శాఖాధిపతులకు లేఖ వ్రాయుటయే గాక, సకలు జిల్లా కలెక్టరుకి మరియు ముఖ్య



కార్య నిర్వహణ అధికారి, జిల్లా ప్రజా పరిషత్, అనంతపురము వారికి తదుపరి చర్యల నిమిత్తం సమర్పించడము జరుగునుఅని తెలిపారు.